మాజీ సీఎం రోశయ్య నిబద్ధత స్ఫూర్తిదాయకం

సిరిపురం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేశ్ సోమవారం ఆవిష్కరించారు. చివరి వరకూ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన నిబద్ధత ఆదర్శనీయమని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రోశయ్య జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి టీజీ భరత్, ఎంపీ శ్రీభరత్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, మద్దిలపాలెం

దేశానికే ఆదర్శంగా విశాఖ అభివృద్ధి

★ ఆ స్థాయిలో అందరం కలిసి పని చేద్దాం ★ మంత్రి నారా లోకేశ్

ఏఐజీ హాస్పిటల్ శిలాఫలక ఆవిష్కరణలో మంత్రి లోకేశ్, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ఎంపీ శ్రీభరత్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, తదితరులు

ఈనాడు–విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఆనందపురం: 'రాష్ట్ర విభజన తర్వాత విశాఖకు ఎంతో చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. విశాఖ ఎకనమిక్ రీజియన్ దేశంలోనే తొలి వన్ ట్రిలియన్ డాలర్ల రీజియన్‌గా మారుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆయన సోమవారం నగరంలో మూడు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏఐజీ ఆధ్వర్యంలోని వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కాంస్య విగ్రహావిష్కరణ, ప్రేమ ఉదయం, ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరయ్యారు. 'విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏఐజీ ఆసుపత్రిని రెండేళ్లలో 650 పడకలతో అందుబాటులోకి తీసుకొస్తాం. హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేసిన విధంగా విశాఖ అభివృద్ధిలో కూడా ఒక కొత్త బెంచ్ మార్క్ సృష్టించబోతున్నాం. విశాఖ నంబర్ వన్‌గా ఉండాలి. దేశంలోని మోడల్ సిటీల్లో ఒకటిగా విశాఖను అభివృద్ధి చేస్తాం' అని లోకేశ్ స్పష్టం చేశారు.

హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్‌కు భూమి పూజలో పాల్గొన్న మంత్రి లోకేశ్, తదితరులు

ఒక వ్యక్తి దాతృత్వంతో ఎందరికో ఆశ్రయం

'దివంగత పద్మశ్రీ డాక్టర్ ఎస్‌వీ ఆదినారాయణరావు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన చేసిన దానం నేడు వేల మందికి ఉపయోగపడే మహా వృక్షంగా మారింది. ఆదినారాయణరావు సమాజ సేవ కోసం ఆరు ఎకరాలు కేటాయించడం అభినందనీయం. సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించిన దాతలందరూ సమాజానికి మార్గదర్శకులు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం ప్రశంసనీయం. పాలియేటివ్ కేర్ సెంటర్ రాష్ట్రంలోనే ప్రత్యేకమైందిగా నిలుస్తుంది. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో తెలిపేందుకు ఈ ప్రాంగణం చక్కటి ఉదాహరణ. యువత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి' అని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. గంభీరం వద్ద ప్రేమ ఉదయం, ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించి ఆలయ కిచెన్ ప్రారంభించారు. అక్కడే హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఏజ్‌కేర్ భవనంలోని 4, 5 అంతస్తులను ప్రారంభించి సంస్థకు సహకరిస్తున్న ముఖ్య దాతలతో బోర్డ్ రూం సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు.

ఏజ్‌కేర్ ఫౌండేషన్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేశ్. చిత్రంలో ట్రస్ట్ సభ్యులు డీఎస్ వర్మ, ఓ.నరేశ్‌కుమార్, ఛైర్మన్ సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు

డేటా సెంటర్ల విషయంలో అపోహలొద్దు: 'ప్రజలకు, ప్రకృతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమం చేపట్టదు. అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పుడు వచ్చే అపోహలను తొలగించి ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. డేటా సెంటర్ల విషయంలో కూడా కొన్ని అపోహలున్నాయి. నేను వ్యక్తిగతంగా ఇంటెల్ డేటా సెంటర్‌ను పరిశీలించాను. విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ల విషయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తాం. నీటి వినియోగాన్ని తగ్గించే ఎయిర్ కూలింగ్ వంటి సాంకేతికతలకు ప్రాధాన్యం ఇస్తాం' అని లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ప్రీపోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ రొక్కం శశి ప్రభ, హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షులు నిష్కించిన భక్త దాస తదితరులు పాల్గొన్నారు.

● విలువలతో కూడిన విద్యే కీలకం

'తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేసే పరిస్థితులు రావడం బాధాకరం. ఇటువంటి రోజుల్లో ఏజ్‌కేర్ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు అత్యాధునిక కేర్ సెంటర్ నిర్మించడం అభినందనీయం. అంగన్‌వాడీ స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విలువలు, నైతికతతో కూడిన విద్య అందించాల్సిన బాధ్యత నాపై ఉంది. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు కేబినెట్ ర్యాంక్‌తో సలహాదారు బాధ్యతలు అప్పగించినా.. ప్రభుత్వం నుంచి ఆయన ఎలాంటి సదుపాయాలు తీసుకోలేదు. పిల్లలకు విలువలు నేర్పే పుస్తకాలను రూపొందించి వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో అందించాలని మాత్రమే కోరారు. అమ్మకి చెప్పలేని పని ఏదీ చేయొద్దు అనే చాగంటి మాట ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉండాలి. వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన. ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛను, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందిస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.

ఏఐజీ ఆసుపత్రి శంకుస్థాపన ప్రాంగణంలో మంత్రి లోకేశ్, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే గంటా

'సర్'లో ముగిసిన కీలక ఘట్టం

స్వల్పంగా ఓటరు నమోదు దరఖాస్తుల రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో మరో కీలక ఘట్టం ముగిసింది. జులై నెల 30న ముసాయిదా ఓటరు జాబితాలను యంత్రాంగం ప్రకటించింది. ఆ రోజు నుంచి నమోదు, సవరణ, తొలగింపునకు దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టారు. ఆ గడువు ఆదివారం ముగిసింది. ఈసీ వెబ్‌సైట్ అనుమతిస్తే నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియడంతో తుది ఓటరు జాబితాల తయారీపై యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లాలో నమోదుకు 6,798, తొలగింపునకు 982, సవరణకు 5,422 దరఖాస్తులొచ్చాయి. వీటిపై విచారణ ప్రక్రియను బీఎల్‌వోలు చేపట్టారు. జిల్లాలో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయానికి 20,23,009 మంది ఓటర్లు ఉండేవారు. వలసలు, మృతులు, డూప్లికేట్, ఇతరాలు కలిపి 2,40,209 ఓట్లు తొలగించారు. ముసాయిదా ఓటరు జాబితాలు ప్రకటించే నాటికి 17,82,800 మంది ఓటర్లున్నారు. వారిలో 2002 జాబితాలో పేర్లు లేని 2.30 లక్షల మందికి నోటీసులు జారీ చేశారు. వాటికి పూర్తిస్థాయిలో వివరణలు రాలేదు. వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. నోటీసులు అందుకున్న వారిలో కనీసం 25 నుంచి 30 శాతం మంది ఓటర్ల వివరాలు తొలగిపోయే అవకాశం ఉంది. కొత్తగా నమోదుకు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడంతో ఓటర్ల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది. అక్టోబరు 3 నాటికి తుది ఓటర్ల జాబితాలు వెలువడనున్నాయి.

పేరుకు సాయం.. నిధులు దోచే పన్నాగం

పక్కదారి పట్టిన స్మైల్ పథకం

న్యూస్‌టుడే, కార్పొరేషన్: పట్టణాల్లో బిచ్చమెత్తుకునే వారికి ఆశ్రయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మైల్ (సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిడ్యువల్స్ ఫర్ లైవ్లీ హుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్) పథకాన్ని పక్కదారి పట్టించి నిధులు దోచేస్తున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఓ ప్రజాప్రతినిధి సోదరుడికి చెందిన స్వచ్ఛంద సంస్థకు ఏటా రూ.50 లక్షలు చొప్పున మూడేళ్లకు రూ.1.50 కోట్లు ఇవ్వడానికి మహా విశాఖ నగరపాలక సంస్థ యూసీడీ (పట్టణ సామాజికాభివృద్ధి)లో కొందరి సహకారంతో ఒప్పందం కుదిరింది. ప్రాజెక్టు ఐదేళ్లకు కాగా.. తొలుత మూడేళ్లకు ఒప్పందం చేసుకుని.. ఆ తర్వాత మరో రెండేళ్లకు పొడిగించుకునే అవకాశం ఉంది.

విశ్రాంతి తీసుకుంటున్న కూలీలు

ఇదీ పరిస్థితి: ▼ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులతో పథకాన్ని అమలు చేయాలని జీవీఎంసీ యూసీడీకి ఆయా బాధ్యతలు అప్పగించగా అధికారులు గతేడాది ఆగస్టులో సన్నాహాలు చేపట్టారు. నవంబరులో కొమ్మాది వద్ద మూడు గదులున్న ఓ నిర్మాణాన్ని అద్దెకు తీసుకుని ప్రారంభించారు.

▼ స్మైల్ ప్రాజెక్టు అమలు తీరుపై యూసీడీ అధికారులు దృష్టి సారించకుండా ఇప్పటికే రూ.9 లక్షలు చెల్లించారు. మరో రూ.24 లక్షలు ఇవ్వడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంత మందికి ఆశ్రయం కల్పించారనే విషయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం గమనార్హం.

▼ బిల్లుల మంజూరుపై పర్యవేక్షణ, క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బిల్లులు సక్రమంగా లేకపోయినా పైరవీలతో నిధులు మంజూరు చేస్తున్నారు.

▼ రెండు గదుల్లో ఉంటున్న 15 మందిలో ఎవరూ బిచ్చమెత్తుకునే వారు కాకపోవడం గమనార్హం. సెక్యూరిటీ గార్డులు, ఇతర ప్రాంతాల నుంచి పని చేసుకోవడానికి వచ్చిన వారికి వసతి కల్పించి నిబంధనలకు విరుద్ధంగా నిధులు దోపిడీ చేస్తున్నారు.

▼ నగరంలో ఆశ్రయ కేంద్రాలు 70 నుంచి 80 మందితో నిర్వహిస్తుండగా.. నిర్వహణకు ఏడాదికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలు చెల్లిస్తున్నారు.

▼ స్మైల్ కేంద్రంలో 15 మందికి రూ.50 లక్షలు ఏ లెక్కన ఇస్తున్నారన్న అంశం చర్చనీయాంశంగా మారింది. 'ఈ విషయమై విచారణ చేస్తాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు విడుదల చేస్తాం' అని యూసీడీ పథక సంచాలకుడు బీవీ రమణ తెలిపారు.

ఆ-ఈఏట్ తుది దశ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆఈఏట్-2026 తుది దశ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 3వరకు రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. 3న ఖాళీ సీట్ల వివరాలను ప్రకటిస్తామన్నారు. 4, 5 తేదీల్లో తుది దశ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలన్నారు. 7న తాత్కాలిక సీట్ల కేటాయింపు, 8 నుంచి 10వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు, 11న ఆఫ్‌లైన్‌లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. కొత్తగా ఆప్షన్లు ఇచ్చిన వారికి సీటు వస్తే గతంలో కేటాయించిన సీటుపై హక్కు కోల్పోతారని పేర్కొన్నారు.

నేడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జేఈఈ, నీట్‌కు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గోపాలపట్నం శివారు మేహాద్రిగెడ్డ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)ను ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డీఎస్‌బీవీ స్వామి, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మృదుల ప్రియదర్శిని సోమవారం పేర్కొన్నారు.

శుద్ధి తర్వాతే తీరంలోకి...

మురుగు సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రాజెక్టు

ఆర్కే బీచ్‌లో భారీ సంపు నిర్మాణం

స్టెప్ గార్డెన్ వద్ద నిర్మాణ పనులు

రామ్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని కాలువలు, గెడ్డల ద్వారా వచ్చే మురుగు ఇప్పటి వరకు నేరుగా సముద్రంలో కలుస్తుండటంతో తీరం కాలుష్య కాసారంగా మారుతోంది. మురుగు, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలకు అడ్డుకట్ట వేసేందుకు జీవీఎంసీ ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టింది. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) సూచనలను పరిగణనలోకి తీసుకుని సుమారు రూ.1.62 కోట్ల అంచనా వ్యయంతో భారీ సంపు నిర్మాణం ప్రారంభించింది.

సిద్ధంగా ఉన్న భారీ ఇనుప సంపు

★ **7 కిలోలీటర్ల సామర్థ్యంతో సంపు...:** ఆర్కే బీచ్ స్టెప్‌గార్డెన్ సమీపంలో 7 కిలోలీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మిస్తున్నారు. గెడ్డల ద్వారా బీచ్‌లోకి వచ్చే మురుగు నీటిని ప్రత్యేక పైపులైన్ల ద్వారా ఈ సంపులోకి పంపుతారు. మోటార్ల ద్వారా అందులోని మురుగును హార్బర్ పంప్‌హౌస్‌కు తరలిస్తారు. అనంతరం సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)కి పంపించి శుద్ధి చేసిన తర్వాత తీరంలోకి విడుదల చేయాలని ప్రణాళిక రూపొందించారు.

» **ప్లాస్టిక్ వ్యర్థాలకు అడ్డుకట్ట...:** మురుగుతో పాటు వచ్చే ప్లాస్టిక్, గృహ వ్యర్థాలను అడ్డుకునేందుకు పలు ప్రాంతాల్లో ప్రత్యేక గ్రిల్స్ ఏర్పాటు చేయనున్నారు. అక్కడ పేరుకుపోయే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు.

» **పూర్తయితే మరింత ఆకర్షణీయం:** ప్రాజెక్టులో భాగంగా పాత కాలువలకు మరమ్మతులతో పాటు కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నారు. దీనికోసం సీపెరల్స్ పరిసర ప్రాంతాల్లో రహదార్ల తవ్వకాలు చేపట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని, తద్వారా పర్యాటకంగా ఈ ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారుతుందని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు.

'విలీనం'పై నిర్వహించిన గ్రామసభలు రద్దు

ఆనందపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీలో విలీనంపై ఆనందపురం మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 25, 27 తేదీల్లో పంచాయతీ రాజ్ అధికారులు చేపట్టిన గ్రామసభలను రద్దు చేయడంతో పాటు మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశించింది. గ్రామసభల గురించి ప్రజలకు పూర్తిగా సమాచారం ఇవ్వకుండా నిర్వహించారని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్ర పట్టణాభివృద్ధి అధికారులకు వినతులు అందజేశారు. ఈ నేపథ్యంలో మళ్లీ గ్రామసభలు నిర్వహించి గ్రామసభ తీర్మానాలు చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఎస్.నాగిరెడ్డి ఆదేశించారు.

'విశాఖ డివిజన్'లోకి తీసుకురావాలని ఆందోళన

నిరసన తెలుపుతున్న రైల్వే ఉద్యోగుల కుటుంబ సభ్యులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఒడిశాలోని రాయగడ డివిజన్‌లో పనిచేస్తున్న సుమారు 650 మంది వాల్తేరు డివిజన్ ఉద్యోగులను విశాఖ డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని ఆయా ఉద్యోగుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిరిపురం ప్రాంతంలోని దక్షిణకోస్తా రైల్వేజోన్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పడిన తరువాత కేవలం రెండేళ్లు రాయగడ డివిజన్‌లో పనిచేస్తే సరిపోతుందని, తర్వాత విశాఖ రైల్వే డివిజన్‌లోకి పంపిస్తామని అప్పట్లో రైల్వే అధికారులు చెప్పారన్నారు. రెండేళ్లయినా ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఈ కారణంగా రైల్వేశాఖ సదుపాయాలను తాము అందుకోలేకపోతున్నామన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను వైద్యం కోసం భువనేశ్వర్ తీసుకెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం దక్షిణ కోస్తా రైల్వేజోన్ అధికారులకు కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారని పేర్కొన్నారు.

అదే చివరి ప్రయాణం.. మిగిలింది అంతు లేని శోకం 6లో

బిల్లు పెట్టెయ్..సొమ్ములు కొట్టెయ్

ఏయూ శతాబ్ది ఉత్సవాల లెక్కల్లో మాయ

ఈనాడు, విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో కొందరు అవకతవకలకు పాల్పడ్డారు. ప్రధాన ఉత్సవం నిర్వహణతో పాటు కొన్ని రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల్లో కొందరు భారీగా డబ్బులు తినేశారన్న విమర్శలు వస్తున్నాయి. వందేళ్ల ఉత్సవానికి అటు ఉద్యోగులు, ఇటు విద్యార్థులు, పరిశోధకులకు ఎటువంటి జ్ఞాపికలు ఇవ్వకపోగా వాటి పేరుతో ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీలు దోచేశాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్ 26కి ముందు విశ్వవిద్యాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహించగా వాటిల్లోనూ వదల్లేదు. కొన్ని విభాగాల్లో ఉత్సవాల పేరుతో పూర్వ విద్యార్థుల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడ్డారు. ఇందులో కొందరు ఆచార్యులు ఉండడం గమనార్హం. ఇవన్నీ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. బిల్లుల వ్యవహారంలో సమగ్ర విచారణకు ఆదేశించాలని అంతా కోరుతున్నారు.

ఉద్యోగుల ఉత్సవాల్లో..: దాదాపు నాలుగు నెలల క్రితం జరిగిన శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఉద్యోగులకు ప్రత్యేక కార్యక్రమాలుగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. వీటి కోసం రూ.4 లక్షలు ఖర్చవుతుందని ప్రతిపాదించగా వీసీ రూ.2 లక్షలు మంజూరు చేశారు. అయినప్పటికీ ఆ సమయంలో టీషర్టులు, ట్రాక్‌షూట్లు అందించకపోగా బ్యాట్లు ఆడినవారే తెచ్చుకున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో మధ్యాహ్న భోజనాలు ఉద్యోగులే వారి డబ్బులతో సమకూర్చారు.

★ ఉద్యోగ ఉత్సవ్ సమయంలోనూ ఉదయం అల్పాహారం ఇద్దరు ఉద్యోగులు, మధ్యాహ్న భోజనం మరొకరు అందించారు. నృత్యం, కోలాటం, సంగీత విభావరిల నిర్వహణ ఖర్చు వారే భరించినట్లు సమాచారం. వీటన్నింటికీ చాలా వరకు ఉద్యోగులే చేయూత ఇవ్వగా... తాజాగా ఇందుకు రూ.4 లక్షలు ఖర్చయినట్లు బిల్లులు సమర్పించడం ఉద్యోగవర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఓ ఉద్యోగి దొంగ బిల్లుల సృష్టించగా ఓ అధికారి వాటికి ఆమోదం తెలపడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎస్‌బీఐ నిధులు ఏమయ్యాయి?

వందేళ్ల ఉత్సవానికి ఎస్‌బీఐ రూ.65 లక్షలు విరాళంగా అందజేసింది. వాస్తవానికి ఆ బ్యాంకు ప్రతినిధులు విశ్వవిద్యాలయం అవసరాల నిమిత్తం కార్లు, విద్యార్థుల కోసం బస్సులు ఇవ్వాలనే ఆలోచన చేశారు. ఈ నిధులపై కన్నేసిన కొందరు టీషర్టులు కొనుగోలు చేయాలన్న ప్రతిపాదన చేశారు. ఈ నిధులతో కొనుగోలు చేసిన టీషర్టులు చాలా మందికి అందలేదు. ఇందులోనూ అవకతవకలు చోటుచేసుకున్నట్లు చెబుతున్నారు. అసలు ఎన్ని టీషర్టులు కొనుగోలు చేశారు, ఎంత మందికి ఎక్కడ పంపిణీ చేశారని ప్రశ్నిస్తున్నారు. దీనికి దొంగబిల్లులు సృష్టించారన్న ఆరోపణలు ఉన్నాయి.

▸▸ వందేళ్ల ఉత్సవం నేపథ్యంలో బీచ్ రోడ్డులో నిర్వహించిన కార్యక్రమాలు, ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన వాటిల్లో స్పాన్సర్లు చేయూత అందించినా వాటికీ బిల్లులు పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. నిర్వహణలో కొందరు ఆచార్యులు నిధులు భారీగా పక్కదారి పట్టించారని సమాచారం.



శ్రద్ధాంజలి

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు - కోడలు: మురళి (లేటు) - లక్ష్మి

కుమార్తె - అల్లుడు: Ch.నాగమణి - రామ్మోహన్‌రాయ్

మనుమరాళ్ళు: శ్రీదేవి, శ్రీలక్ష్మి, మాధురి, లిఖిత, తేజశ్రీ, పవిత్ర

మనుమలు: మనీష్, అబ్దుల్లా, చాణక్య కృష్ణ చైతన్య, సుబ్బారావు, హరిబాబు

ముని మనుమలు: మిలన్, విశ్రుత్, లాస్విత, ధార్విక్, తియారా, దేవాన్ష్, అనుమ్, ఉస్మాన్

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ శ్రీ పంచముఖి సూర్యనారాయణ గారు

DEE / TRS

జననం: 4-6-1934 మరణం: 19-8-2026

పెద్దకర్మ: తేది 2-9-2026న మర్రిపాలెంలో జరుగును.

✝ OBITUARY ✝

In the way of righteousness there is life; In walking its path there is no Death.
Proverbs 12:28

Former Correspondent, Vice Principal and Head of the Department of English at **St. Joseph's College for Women (A)**, Visakhapatnam.

Funeral: 01-09-2026 at 3.00pm at St.Joseph's Convent Church, Waltair, R.S Gnanapuram, Vizag.

Sr. Albertine

DOB: 14-02-1932

DOD: 31-08-2026

PROVINCIAL SUPERIOR

SISTERS OF ST. JOSEPH'S OF ANNECY

VISAKHAPATNAM PROVINCE

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

ట్రెడిషనల్ & లైఫ్ స్టైల్

డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన & అమ్మకం

వినాయక చవితి ప్రత్యేకం

అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు

చివరి 2 రోజులు

హోటల్ గ్రీన్ పార్క్

వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే

సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎత్నిక్ వేర్ | కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్

UP TO 50% DISCOUNT

M: 9412258826 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్ | షష్టి పూర్తి శుభాకాంక్షలు | జన్మదిన శుభాకాంక్షలు | జయంతి, వర్ధంతి | లీగల్ ప్రకటనలు | అంత్యక్రియలు

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

సింహగిరిపై 11న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

5 నుంచి పేర్ల నమోదుకు అవకాశం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 11న సింహగిరిపై ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఈవో జల్లేపల్లి వెంకటరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఆలయ ఉత్తర గోపురం ఎదురుగా వార్షిక కల్యాణోత్సవ వేదిక వద్ద వ్రతాలు జరుగుతాయని పేర్కొన్నారు. వీటిలో పాల్గొనే గృహిణులకు దేవస్థానం ఉచితంగా పూజా సామగ్రి, కొండ దిగువకు, పైకి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. పాల్గొనాలనుకునే మహిళలు ఈ నెల 5 నుంచి 9వరకు సింహగిరిపై పీఆర్వో కార్యాలయంలో దరఖాస్తులు పొందొచ్చని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసినవి సమర్పించాలని సూచించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ల తరుపున ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఈక్రింది దిగువనుదహరించిన ఆస్తి, **G.V.M.C, Visakhapatnam area, Vadapalem Village, China Rushikonda, Chinagadili Mandalam, Gitam Post, Visakhapatnam** - 530 045. సర్వే నెంబర్లు 50/12P, 50/13, 50/7C & 50/7B part లో చేరిఉన్నది.

1) సదరు S.No.50/13లో చేరిఉన్న 581 చ॥గ॥ల ఖాళీ స్థలము మరియు S.No. 50/12 పార్ట్‌లో చేరిఉన్న 406 చ॥గ॥లు ఖాళీస్థలమును వెరశి 987 చ॥గ॥ల స్థలము విశాఖపట్నం వాస్తవ్యులు Flat No. 402, Royal Heights Apartments, Seethammadhara, Visakhapatnam Chintalapati Late Venkata Ramana Raju గారి భార్య Smt. Chintalapati Varalakshmi గారికి తేది. 29-04-1989న Sale Deed No. 4207/1989 గా Gaddipalli Appanna వగైరాల వలన క్రయలబ్ధమై ఆనాటి నుండి నేటివరకు ఆమె స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నదని నమ్మించియున్నారు మరియు ఆమె సదరు ఆస్తి వ్యవహారమై అన్ని వ్యవహారములు చూసుకొనుటకు M/s. R.E.C. Estates, Rep. by its Managing Partner Subhash Bharaaria, Kirlampudi, Visakhapatnam వారికి తేది.09-04-2026న విశాఖపట్నం జిల్లా Madhurawada, SROలో ఒక Agreement to Sell with Possession Coupled with Irrevocable General Power of Attorney అనే డాక్యుమెంట్ నెం. 3809/2026గా రిజిస్ట్రీ చేసియున్నారు.

2) అలాగే అదేగ్రామంలో Survey No. 50/7Bలో చేరిఉన్న 261.77 చ॥గ॥ల ఖాళీ స్థలము మధురవాడ, విశాఖపట్నం వాస్తవ్యులు Sri Yeturi Pydi Raju గారి కుమారుడు Yeturi Venkateswarlu గారికి తేది. 26-03-2026న Madhurawada, SRO లో రిజిస్ట్రీ కాబడిన Sale Deed No. 3261/2026 ద్వారా Gaddipalli Appala Raju గారి ద్వారా దఖలుపడి నాటి నుండి నేటి వరకు సదరు Yeturi Venkateswarlu గారి స్వాధీన సంపూర్ణ హక్కులతో చెంది ఉన్నదని మరియు సదరు Gaddipalli Appala Raju గారికి సదరు ఆస్తి Gaddipalli Ammoramma, W/o. late Yellanna వగైరాల నుండి సెటిల్ మెంట్ డీడ్ నెం. 11513/2025 గా దఖలుపడినదని తెలియజేసినారు.

3) అటులనే అదేగ్రామంలో Survey No. 50/7C partలో 290.4 Sq. Ydsలో భాగమైనటువంటి 66 చ॥గ॥ల ఖాళీస్థలము శ్రీ. Tapurani Srinivas, S/o. Appalaswamy గారికి చెందినదని వారికి Doct. No. 243/1994 SRO-Madhurawada మూలంగా క్రయలబ్ధమై ఆనాటి నుండి వారి స్వాధీన హక్కుభుక్తములలో ఉండి అందులో 66 చ॥గ॥లు మాత్రమే నాక్లయింటుకు అమ్ముటకు నిర్ణయించుకున్నారు.

సదరు పైన తెలిపిన ముగ్గురు ఆసాములు వారి వారి స్థలములను నాక్లయింట్లకు అమ్ముటకు నిర్ణయించుకొని ఈ పత్రికాముఖంగా యావన్మందికీ తెలియజేస్తున్నారు. పైన తెలిపిన సదరు ఆస్తుల విషయంలో ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు, Charge లుగాని, Lein లుగాని ముందస్తు Attachments కానీ Injunction ఉత్తర్వులు కాని ఉన్నచో ప్రకటన తేది నుండి **10 దినములలోగా** వారి వారి అభ్యంతరాలు, ఆక్షేపణలు తగు ఆధారములతోను, సరియైన వివరములతోను ఈక్రింది వారికి స్వయంగాగానీ, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారాగాని, మాధ్యమాల ద్వారా గాని తెలియజేయగలరు. **10 దినములలోగా** ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు మాకు రాని యెడల సదరు ఆసాములతో మాక్లయింట్లు నిర్దిష్టమైన క్రయపురోణీలు సదరు ముగ్గురు ఆసాములతో చేసుకొని నిర్దిష్ట సమయంలో నిర్ణయించిన కాలానికి వారి హక్కుదారులతో సేల్‌డీడ్ చేసుకుందురని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

DESCRIPTION OF SCHEDULE PROPERTY

SCHEDULE-A: Item No.1: All that piece and parcel of the vacant site measuring an extent of 406 Sq.yds in a total extent of 677 Sq.Yds covered by Survey No.50/12 part of Vadapalem Village, China Rushikonda Gitam Post, within the limits of G.V.M.C., SRO-Madhurawada and bounded by: **East:** Remaining site of Smt. Chintalapati Varalakshmi in S.No.50/13, **South:** Remaining site of Smt. S. Varalakshmi in S.No. 50/12, **West:** Site in Survey No.50/7C & 50/7B, **North:** M.R. Luxuria Apartments.

Item No.2: An extent of 581 Sq.Yds in S.No.50/13: **East:** Vacant land of R.V.R. Chowdary in S.No.51, **South:** Sea Coasta Residential Flats, **West:** Item No.1 land, **North:** Site belongs to Umapativarma in S.No.50/10.

SCHEDULE-B: All that piece and parcel of the vacant site measuring 261.77 Sq.yds in S.No.50/7B of Vadapalem Village, China Rushikonda, Gitam Post, within the limits of G.V.M.C, SRO-Madhurawada and bounded by: **East:** Vacant land in S.No.50/12 belongs to Smt. Chintalapati Varalakshmi, **South:** Vacant land in S.No.7/C belongs to T. Srinivas, **West:** 40 feet Road, **North:** M.R. Luxuria Apartments.

SCHEDULE-C: All that piece and parcel of the vacant site measuring 66 Sq.yds out of 290 Sq.Yds in S.No.50/7C belongs to Tapurani Srinivas shaping in a triangle bit situated in Vadapalem Village, China Rushikonda, Gitam Post, within the limits of G.V.M.C, SRO-Madhurawada and bounded by: **East:** Nil, **South:** Remaining land of T. Srinivas, **West:** 40 feet Road, **North:** M.R. Luxuria Apartments.

K. DAKSHINA MURTHY (K.D.M), Advocate
Flat No. 2/5, Sowmitri Apartments, Besides Agarwal Eye Hospital, Kannayyapeta
Visakhapatnam-02. Cell: 98481 46393 e-mail: kdmoffice@rediffmail.com
Date: 31-08-2026 Visakhapatnam

వైద్యుడికి ఆత్మీయ వీడ్కోలు

రాజమహేంద్రవరం ప్రభుత్వ సమగ్ర బోధ నాసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ కేవీవీ సుబ్రహ్మణ్యంకు సోమవారం పలువురు వైద్యులు, సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆయన సతీమణి వసుంధరను వైద్యులు కె.దిలీప్‌కుమార్, బి. వివేకానంద, పి.రమణరావు, బీబీ ఫణికుమార్, రాజమహేంద్రవరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. – న్యూస్‌టుడే, జగదాంబకూడలి

ప్రయోగ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులకు మరో అవకాశం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది జూన్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన యూజీ స్పెషల్ డ్రైవ్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులకు మరోసారి అవకాశం కల్పించనున్నామని డిప్యూటీ రిజిస్ట్రార్ (యూజీ ఎగ్జామ్స్) ఎం.పద్మరాజు ఉత్తర్వులు జారీ చేశారు. బీఏ, బీఎస్సీ, బీఏ(ఓరియంటల్ లెర్నింగ్), బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్/జనరల్), బీబీఏ, బీసీఏ, బీహెచ్ఎం అండ్ సిటీ కోర్సుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెప్టెంబరు 10లోగా తమ పరిధిలోని కేంద్రాలను సంప్రదించి పరీక్ష తేదీ, సమయం, ప్రాక్టికల్ పేపర్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

అదే చివరి ప్రయాణం.. మిగిలింది అంతు లేని శోకం

లారీని ఢీకొన్న ఘటనలో కారులోని యువకుడు సజీవ దహనం

దగ్ధమవుతున్న కారు

అమర్నాథ్ పాత్రో

ఆనందపురం, న్యూస్‌టుడే: సొంతింటి కలను నెరవేర్చుకున్న ఓ సాఫ్ట్‌వేర్ యువకుడు.. గృహప్రవేశం అయిన తర్వాత ఆ ఆనందాన్ని స్నేహితులతో పంచుకోవడానికి వెళ్తూ కారు ప్రమాదంలో సజీవ దహనమైన హృదయ విదారక సంఘటన విశాఖనగర పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆనందపురం సీఐ యర్రంనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని రాయగడ జిల్లా గుణుపూర్‌కు చెందిన పోలాకి మోహనరావు పాత్రో, ప్రశాంతి పాత్రోల కుమారుడు అమర్నాథ్ పాత్రో(28) హైదరాబాద్‌లో ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. సుమారు మూడు నెలల క్రితం ఆనందపురం-విశాఖపట్నం రోడ్డులోని పరదేశిపాలెంలో ఫ్లాట్ కొనుగోలు చేశాడు. ఆగస్టు 27న కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేసి కొత్త ఇంటికి మకాం మార్చారు.

★ **ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టి..** కొత్త ఇల్లు కొనుక్కోవాలన్న తన కోరిక నెరవేరడంతో ఆదివారం రాత్రి స్నేహితులను కలిసి వస్తానని తన కారులో బయలుదేరిన అమర్నాథ్ పాత్రో ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిలోని సర్వీస్ రోడ్డులో ప్రయాణిస్తూ గండిగుండం పరిధిలోని సత్తరువు కూడలిలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో కారు ఇంజిన్ భాగంలో మంటలు చెలరేగి క్షణాల్లో వాహనం అంతా వ్యాపించి అమర్నాథ్ కారులోనే సజీవ దహనమయ్యాడు. అమ్మతో త్వరగా వచ్చేస్తానని చెప్పి స్నేహితులను కలిసి వస్తానన్న తన కుమారుడు రాత్రి 12 గంటలైనా ఇంటికి రాకపోవడంతో తల్లి ప్రశాంతి ఫోన్ చేసింది. దారిలోనే ఉన్నానని, త్వరగా వచ్చేస్తానని తల్లికి చెప్పిన అమర్నాథ్ అంతలోనే ప్రమాదానికి గురయ్యాడు. అర్ధరాత్రి ఒంటి గంటకు మళ్లీ ఆమె తన కుమారుడికి కాల్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఉదయం పోలీసుల నుంచి కాల్ రావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించి, సొంత ఇల్లు, కారు కొనుక్కోవాలన్నది తన లక్ష్యమని చిన్ననాటి నుంచే చెప్పేవాడని, వాటిని నెరవేర్చుకొని సుఖంగా జీవించే సమయంలో కుమారుడు దూరమయ్యాడని తల్లిదండ్రులు, మృతుని సోదరి విలపించారు.

వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. ప్రధాన కార్యాలయం నుంచి సోమవారం ఆయన దూరదృశ్య సమీక్ష నిర్వహించి జోనల్ కమిషనర్లు, అధికారులతో మాట్లాడారు. మూడో తేదీ నాటికి ఓటర్ల జాబితా పరిశీలించాలని, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని.. పోలింగ్ బూత్‌లో 1,200 ఓట్లకు మించి ఉండకూడదని ఆదేశించారు. జెడ్‌సీలు క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌లు పరిశీలించి సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. వార్డు సరిహద్దుల వద్ద ఎదురయ్యే సమస్యలను పట్టణ ప్రణాళికాధికారులు, జీవీఎంసీ కార్యదర్శి బీవీ రమణతో కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.

సమకాలీన న్యాయ విద్యకు ప్రాధాన్యమివ్వాలి

సంపుటిని విడుదల చేస్తున్న గోవా అంతరాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆర్.వెంకటరావు, భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డా.వై.ఉమాశంకర్, ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాష్‌రావు

సబ్బవరం, న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలోని సోమవారం అంతర్జాతీయ న్యాయ, అనుబంధ విభాగాల కేంద్రం ఆధ్వర్యంలో 'సరిహద్దులకు ఆవల 2.0: అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో వృత్తులు, ధోరణులు' అనే అంశంపై ఒక రోజు అంతర్జాతీయ కార్యశాల జరిగింది. గోవా అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డా. ఆర్.వెంకటరావు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి డా.వై.ఉమాశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిని డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ డా.డి. సూర్యప్రకాష్‌రావు స్వాగతించారు. వీసీ మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టంపై మరింత అవగాహన, భాగస్వామ్యం పెంచుకోవాల్సిన ఆవశ్యకత, ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రొఫెసర్ వెంకటరావు మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను, యువ న్యాయ నిపుణులు పోషించగల కీలకపాత్ర గురించి వివరించారు. అంతర్జాతీయ న్యాయపరమైన చర్చలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలన్నారు. సమకాలీన న్యాయ విద్యలో అంతర్జాతీయ చట్టాన్ని న్యాయ విశ్వవిద్యాలయాలు ఒక కీలక భాగంగా చేయాలని సూచించారు. ఉమాశంకర్ మాట్లాడుతూ కేవలం న్యాయవాదిగా ఉండటానికి, మంచి న్యాయవాదిగా మారడానికి ఉన్న వ్యత్యాసం గురించి తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ చట్టాల మధ్య ఉన్న సంబంధం గురించి వివరించారు. నేరస్థుల అప్పగింత, దౌత్య సంబంధాలను ఉదాహరణలతో తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యాపరమైన భాగస్వామ్యం, వృత్తి అభివృద్ధిపై 'అంతర్జాతీయ న్యాయ శాస్త్రంలో వృత్తికి మార్గదర్శి-సంపుటి 2'ను విడుదల చేశారు. అనంతరం అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.విశ్వచంద్రనాథ్ మాదాసు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డా.సి.లక్ష్మి, డా. నీలిమ భోగడి, షెర్లీ హెప్సిబా, ప్రొఫెసర్ కొండయ్య డా.ఎస్.రాణిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. ఆటోనగర్ బీ బ్లాక్‌లో సోమవారం నూతన పరిశ్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. పూజ చేసి పరిశ్రమను ప్రారంభించారు. యూపీవీసీతో తయారు చేసే వివిధ ఉత్పత్తులు ఈ పరిశ్రమలో అందుబాటులో ఉంటాయని ప్రతి పారిశ్రామికవేత్త నాణ్యతతో, సకాలంలో సరకు సరఫరా చేస్తే వ్యాపారాభివృద్ధి తప్పక జరుగుతుందని అన్నారు. మాజీ ఐలా ఛైర్మన్లు రాఘవేంద్రరావు, శేషగిరిరావు, సత్యనారాయణరెడ్డి, ఐలా ఛైర్మన్ సాంబశివరావు, కార్యదర్శి పద్మావతి, వాసీ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, పరిశ్రమ యజమాని లంక బాపిరాజు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ పూజలో ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పారిశ్రామికవేత్తలు

CAUTION NOTICE

The General Public is hereby informed that our client Ultra Corpotech Private Limited, a company incorporated under the Companies Act, 1956, having its registered office at Gat No. 854 to 863 and 776, Nighoje-Kuruli Road, Nighoje, Pune, Maharashtra-410 501 has entered into a Memorandum of Understanding dt. 11-08-2026 with M/s. Chaganti Developers, a partnership firm having its registered office, Pedawaltair, Visakhapatnam-530017, for acquisition of the plots more fully described in the Schedule hereunder, forming part of the approved layout "Punyagiri Township", L.P.No.47/2025/1167/VMRDA/DPMS, RERA No. P02300066406, situated at Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh. Pursuant to the said MOU, our client has already paid part of the advance consideration to the Developers towards the acquisition of the subject plots.

Therefore, the General Public are hereby called upon to submit any objections, claims, rights, or interests in respect of the above property directly to the undersigned in writing within **10 days** from the date of publication of this notice, along with original supporting documents. Failing such notification, it shall be presumed that the property is free from encumbrances, and our client shall proceed with the transaction under the aforesaid MOU. Thereafter, no claim or objection(s) shall bind our client or the property, and any person having a right or claim shall be deemed to have waived the same.

SCHEDULE OF PROPERTY

Total land admeasuring 3,325.64 Sq. Yds, comprised of Approved Plots bearing Nos. 1, 2, 14, 15, 16, 17, 29, 30, 31, 32, 46, 47, 48 and 49 forming part of the approved layout "Punyagiri Township" (L.P No.47/2025), situated at Survey No.48/1, Cheedipalem Village, Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh.

YNS LAW CHAMBERS
Y.N. SRINIVAS, Advocate & Spl. Public Prosecutor (Govt. of India)
Y. SRI LAKHSMI, Advocate
Flat No. 304 & 305, Sanjana Residency, Facor Layout, Waltair Uplands
Visakhapatnam. A.P. **Ph. 0891-2764495, Mob. 9849664495**

అత్యుత్తమ విద్య అందించడానికే సీవోఈల ఏర్పాటు

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి స్పష్టీకరణ

మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి నాయక్, చిత్రంలో గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గౌతమి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'గిరిజన విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించాలనే ఉద్దేశంతో విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ప్రభుత్వానికి పిల్లల భవిష్యత్తు ముఖ్యం. తల్లిదండ్రుల కోరిక ప్రకారం చేయడానికి ప్రయత్నం చేస్తాం' అని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో సోమవారం గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గౌతమి, కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 'ప్రస్తుత సీవోఈలతో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ప్రయోగాత్మకంగా 5 నుంచి 12వ తరగతి వరకు కాకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మాత్రమే శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి రాష్ట్రవ్యాప్తంగా 6 సీవోఈలు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ఎస్సీలకు మూడు, ఎస్టీలకు ఒకటి, బీసీలకు రెండు చొప్పున ఏర్పాటు చేశాం. ఎస్టీలకు మారికవలసలో సిద్ధం చేస్తున్నాం. బిడ్డింగ్ ద్వారా ప్రముఖ విద్యా సంస్థ ఫిజిక్స్‌వాలాను ఎంపిక చేశాం. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు 150 చొప్పున సీట్లు కేటాయించాం. ఎంపీసీ 300, బైపీసీ 300 సీట్లు కలిపి 600 మందికి ఇక్కడ వసతి కల్పిస్తున్నాం. విద్యా సంవత్సరం నష్టపోకుండా మారికవలసలోని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతితో సమీపంలోని శ్రీకృష్ణాపురం, మారికవలస బాలికల పాఠశాలలో సర్దుబాటు చేశాం. మాడుగుల ప్రాంతానికి చెందిన 39 మందిని వారి కోరిక మేరకు పంపాం. 26న పాడేరు వద్ద కొందరు బస్సు ఆపి ధర్నా చేయడంతో తిరిగి మారికవలసలో కొనసాగించాలని నిర్ణయించాం. ప్రస్తుతం మారికవలస, శ్రీకృష్ణాపురంలో విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు' అని నాయక్ స్పష్టం చేశారు.

గడువు లోపు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం

వన్‌టౌన్, జగదాంబకూడలి, కార్పొరేషన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో 216 అర్జీలు అందాయి. డీఆర్వో ఎం.విశ్వేశ్వరనాయుడు, డిప్యూటీ కలెక్టర్ టి.గోవింద్, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి వినతులు స్వీకరించారు. జీవీఎంసీ-60, రెవెన్యూ-20, పోలీసు-20, మిగిలిన 116 ఇతర ప్రభుత్వ శాఖలకు చెందినవి. అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని డీఆర్వో అధికారులకు సూచించారు. ★ జీవీఎంసీ కార్యాలయంలో అదనపు కమిషనర్లు రమణమూర్తి, వర్మతో కలిసి కమిషనర్ కేతన్‌గార్గ్ అర్జీలు స్వీకరించారు. 90 ఫిర్యాదులు రాగా.. మధురవాడ జోన్‌కు 17, తూర్పునకు 24, పశ్చిమానికి 2, ఉత్తరానికి 9, దక్షిణానికి 7, పెందుర్తికి 7, అగనంపూడికి 1, గాజువాక 11, ప్రధాన కార్యాలయానికి 11 వచ్చాయి. ★ నగర పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 105 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ శంఖబ్రత బాగ్చీ బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో దూరదృశ్య సమీక్ష నిర్వహించి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

సమస్యలు తెలుసుకుంటున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, డిప్యూటీ కలెక్టర్ గోవింద్, అధికారులు

స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో రోజూ పీజీఆర్ఎస్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను సులభంగా, పారదర్శకంగా గడువు లోపు పరిష్కరించడానికి అన్ని స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కార్యాలయాల్లో రోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించాలని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి అర్జీని పీజీఆర్ఎస్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపి అవి పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కారమయ్యేలా సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై మార్టిగేజ్ లోన్స్, Govt. ఎంప్లాయీస్, రిటైర్డ్ పెన్షనర్సుకు పర్సనల్ లోన్స్, స్థిరాస్తి ఏ బ్యాంక్‌లో ఉన్నా జిరాక్స్ పేపర్సుపై 2nd మార్టిగేజ్ లోన్. నోసిబిల్, అయోధ్య సొసైటి. Cell: 9666547338

మా ప్రైవేట్‌ఫైనాన్స్‌ద్వారా తక్కువ వడ్డీకి పొలాలు స్థలాలు ఇళ్లు ప్లాట్లు ఫ్యాక్టరీస్ స్కూలు/కాలేజిలు స్థిరాస్తులపై లోన్స్/టేకోవర్‌లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్ కలదు. (బ్యాంక్‌లోన్స్ ఉన్నా ఇవ్వబడును) నోబ్రోకర్/నోసిబిల్ వైజాగ్. 7075368585.

REAL ESTATE

FLAT FOR SALE

MADDILAPALEM

Apartment - 3BHK, Area 1840 sft, Maddilapalem, Vizag. Contact: 9502783675

LAND FOR SALE

GENERAL

INDUSTRIAL LAND FOR SALE
Industrial Plot N/A Converted, Ac. 2.80 Cents, Near NTPC Plant Parawada, Anakapalli District.
CONTACT: 7386776877

PLOT FOR SALE

PENDURTHI

VUDA Approved Plots with all developments Gated Community Layout available Nr. Pendurthi and Sabbavaram ✆ 9398694446

VZM ROAD

రఘు కాలేజీ దగ్గర భూమాత వారి NRI రాయల్ VUDA లేఔట్ లో 183 చ.గ N/F ప్లాట్ నెం : 107 అమ్మకం. ఫోన్: 86869 97700

PROPERTY FOR SALE

GENERAL

Apartment for Sale- 3 BHK, Area- 1850 Sq.Ft. Maddilpalem, Visakhapatnam. Contact: 9502783675.

TO LET

COMMERCIAL

JAGADAMBA

Commercial Spaces 1000 Sft. wirth Furniture & 4500 Sft. in 3rd Floor @ Jagadamba Junction Vizag for Rent. ✆ 8374816236.

Clinic for Rent Available. C-9, Doctors & Doctor's Plaza, Opp:KGH OP Gate, VSP. Cont: Dr. K.Vishnu Prasad ✆ 9849544287, 9908035477

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు లైజనింగ్ ఆఫీసర్, మేనేజర్ మరియు జూనియర్ అకౌంట్స్ కావలెను. Ph: 7702923335, 8790343335.

అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి విశాఖపట్నం బ్రాంచి నందు పని చేయుటకు రికవరీ ఎగ్జిక్యూటివ్స్- 8(Nos) కావలెను. 2 వీలర్ కచ్చితంగా ఉండాలి. ✆ 83410 32818, 73861 32388.

రిసెప్షనిస్ట్ (F) హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలిగిన వారు కావలెను. గాజువాక, NAD, PMపాలెం క్లినిక్స్ కొరకు ఫోన్: 7981915024.

ప్రముఖ బ్యూటీ సెలూన్‌లో పనిచేయుటకు Female Assistants కావలెను. వసతి, ట్రైనింగ్ కలదు. జీ: 18,000/- Qlf: Inter. ✆ 6281360264.

ప్రముఖ విద్యా సంస్థకు బస్సు డ్రైవర్ MVP కోలనీ నుండి కావలెను. Ph :9705368161

FACULTY/ TEACHERS

Wanted Mathematics teacher for a school near Boyapalem. Contact: 9010137154

SECURITY GUARDS

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, గుర్రంపాలెంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీ, జీతం: 15,000/- , వివరాలకు.7288004466

వైజాగ్ సిటీ పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటి సూపర్ వైజర్స్, సెక్యూరిటి గార్డ్స్, లేడి సెక్యూరిటీగార్డ్స్. జీతం: 20,000/- to35,000/- ✆ 9014709272.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విద్యుత్తు సమస్యలకు సత్వర పరిష్కారం

ఫోన్‌లో ఫిర్యాదులు వింటున్న సీఎండీ పృథ్వీతేజ్

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ అన్నారు. గురుద్వారా దరి సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమానికి హాజరై ఫోన్‌లో వినతులు స్వీకరించారు. విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు, టీడీఆర్ మార్పిడి, హెచ్ఆర్‌డీ సంబంధిత అంశాలు, రూఫ్‌టాప్ సోలార్ తదితర సమస్యలపై 37 వినతులు వచ్చాయన్నారు. వినియోగదారులు 1912 లేదా 94936 81912 వాట్సప్ నంబరు ద్వారా సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టీవీ సూర్యప్రకాశ్, సీజీఎం సాల్మన్‌రాజు, జీఎం ఝాన్సీ, వీవీఎస్ఎన్‌వీ ప్రసాద్, వీవీ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్డింగ్ టెక్నాలజీ కోర్సులో ఉచిత శిక్షణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంచడంతోపాటు దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వెల్డింగ్ టెక్నాలజీ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నీలం గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద మూడు నెలల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. పదో తరగతి ఆపైన చదివి, 18-40ఏళ్ల లోపు వయసున్న వారు అర్హులన్నారు. వివరాలకు 85558 68681 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అప్రమత్తంగా వ్యవహరించి..పురస్కారాలు సాధించి

డీఆర్ఎం లలిత్ బోహ్రాతో ప్రతిభ చూపిన ఉద్యోగులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు కృషి చేసిన పలువురు రైల్వే ఉద్యోగులను విశాఖ డీఆర్ఎం లలిత్ బోహ్రా భద్రత పురస్కారాలతో సత్కరించారు. మే 31న పార్వతీపురం స్టేషన్ మీదుగా వెళ్తున్న రైలులో విధుల్లో ఉన్న సీనియర్ ట్రైన్ మేనేజర్ ఎం.వేణుగోపాల్‌రావు పక్కన వెళ్తున్న గూడ్స్ రైలు 5వ వ్యాగన్ అడాప్టర్ స్థానభ్రంశం చెందడాన్ని గుర్తించి చిత్రాలు తీసి సంబంధిత అధికారులకు పంపారు. వెంటనే వారు అవసరమైన చర్యలు చేపట్టారు. జూన్ 3న షంటింగ్ విధుల్లో ఉన్న ఏఎల్‌పీ కుడిపూడి సతీశ్ ఓ లోకోకు ఔటర్ వెహికల్ స్ప్రింగ్ విరిగిపోయినట్లు గుర్తించి అధికారులకు సమాచారమిచ్చారు. జూన్ 18న పలాస స్టేషన్‌లో రోలింగ్ ఇన్ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి లోకో నుంచి 201 వ్యాగన్‌లోని ఆర్4 వీల్‌కు హాట్ యాక్సిల్ ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యాగన్‌ను విడదీసి సైడింగ్‌లో ఉంచారు. ఇలా పలు సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించిన సిబ్బందిని డీఆర్ఎం ప్రశంసించారు. పలువురు డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	విత్‌స్కిన్	బ్యాగ్
ఫారం గేటు	124	120
లైవ్	151	140
డ్రెస్డ్	234	250
స్కిన్‌లెస్	264	260

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల విజేత విశాఖ

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల కేంద్రంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ఆట స్థలంలో రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల ఫుట్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్లో విశాఖపట్నం 2-1తో తిరుపతిపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ పద్ధతిలో జరిగిన పోటీల్లో 25 జిల్లాల నుంచి జట్లు పాల్గొనగా విశాఖపట్నం, తిరుపతి, విజయనగరం జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

విజేత విశాఖపట్నం జట్టుతో అతిథులు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు;

విశాఖపట్నంలో నివసిస్తున్న **యరపోతు వెంకటరావు** మరియు **యరపోతు విజయలక్ష్మి గార్లు** దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయడానికి హౌసింగ్ లోన్ కొరకు మా క్లయింట్ బ్యాంకును సంప్రదించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తిని మొదట **గుడివాడ అన్నపూర్ణ** రిజిస్టర్డ్ సేల్ డీడ్ **(నెం. 2103/2003)** ద్వారా కొనుగోలు చేశారు. ఆమె అవివాహితగా మరణించిన తరువాత ఈ ఆస్తి ఆమె సోదరుడు **గుడివాడ ప్రకాశరావు** గారికి సంక్రమించినది. విశాఖపట్నం గౌరవనీయ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), **తేది 09-04-2026** నాటి **ఓ.ఎస్. నెం.431/2025** లో తన తీర్పు మరియు డిక్రీలో, **లేటు గుడివాడ అన్నపూర్ణ గారికి గుడివాడ ప్రకాశరావు ను ఏకైక చట్టబద్ధ వారసుడిగా ప్రకటించారు.**

మా క్లయింట్ బ్యాంక్ పైన తెలిపిన కాబోయే కొనుగోలుదారులకు హౌసింగ్ లోన్ మంజూరు చేయాలని నిర్ణయించడమైనది. షెడ్యూల్ చేయబడిన ఆస్తికి సంబంధించి ఏవైనా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అమ్మకపు ఒప్పందాలు, రుణాలు, జప్తులు, లీజ్‌లు లేదా వివాదాలు ఉన్నచో వాటిని దిగువ సంతకందారునికి సమర్పించవలసిందిగా సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయుచున్నాము. ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటరీ రుజువులతో పాటు రాతపూర్వకంగా సమర్పించవలెను.

నిర్ణీత కాలపరిమితిలోగా ఎటువంటి అభ్యంతరాలు తెలపనిచో ఆస్తి అన్ని భారాలు మరియు వివాదాల నుండి విముక్తి పొందిందని భావించబడుతుంది మరియు మా క్లయింట్ బ్యాంక్ హౌసింగ్ లోన్ మంజూరుతో ముందుకు కొనసాగుతుంది. ఈ కాలపరిమితి తర్వాత ఏవైనా క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు ఉన్నచో మా క్లయింట్ బ్యాంక్‌కు కట్టుబడి ఉండవు.

షెడ్యూల్: విశాఖపట్నం, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, లలితానగర్ ఏరియా, అల్లిపురం వార్డు, టి.యస్.నెం. 355 భాగంలో మొత్తం 600 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 25 చ॥గ॥లు లేదా 20.9 చ॥మీ॥ల స్థలంలో సాయి తిరుమల్ ఎన్‌క్లేవ్ మొదటి అంతస్తులో 890 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతో సహా)తో **ఫ్లాట్ నెం.202** మరియు డోర్ నెం. 49-23-27/6, పాత మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.52000/272, కొత్త అసెస్‌మెంట్ నెం.1086104420, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.112311D010214557 తో కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 22, **దక్షిణం:** ప్లాట్ నెం. 14, **పడమర:** ప్లాట్ నెం. 20, **ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు. మొదటి అంతస్తులోని ప్లాట్ నెం. **202 హద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ప్లాట్ నెం. 203, **పడమర:** ప్లాట్ నెం. 201, **ఉత్తరం:** ఓపెన్ స్పేస్.

కె. శంకర్, అడ్వకేట్, డి నెం.49-38-13, NGGO's కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. మొబైల్ నెం.98489 55228.

(c) eenadu

పెందుర్తి

నేడు 'ఎలుపమ్మ' ఉత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఎల్లుప్పి గ్రామదేవత ఎలుపమ్మ వారి మహోత్సవం మంగళవారం ఘనంగా జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి పూజలు చేస్తారన్నారు. సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

జలహారతికి జన సమీకరణ ఏర్పాట్లు

వేపగుంట, న్యూస్‌టుడే: పోలవరం ఎడమకాలువ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్రకు ప్రధాన పండుగ వంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఈనెల 2న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం కానున్న పోలవరం ఎడమకాలువ ప్రారంభోత్సవ వేడుకల జనసమీకరణకు పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన గణబాబు సోమవారం వేపగుంటలో కూటమి నాయకులతో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి 6 వేల మంది చొప్పున జనసమీకరణ చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. పోలవరం నుంచి వచ్చే నీటిని నిల్వ చేసుకునేందుకు అవకాశమున్న మేహాద్రి రిజర్వాయర్‌ను 2 టీఎంసీల సామర్థ్యానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పంచకర్ల, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గణబాబు

ఉచిత అంబులెన్సుకు విరాళం

పెందుర్తి, న్యూస్‌టుడే:పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టనున్న ఉచిత అడ్వాన్స్‌డ్ సపోర్ట్ అంబులెన్సుకు స్థానిక రాతిచెరువు కాలనీకి చెందిన శరగడం బాలు మహేంద్ర రూ.18 వేలు విరాళం అందించారు. విరాళాన్ని నగదు రూపంలో ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీనుకి సోమవారం అందజేశారు. నానమ్మ జ్ఞాపకార్థం అంబులెన్సులో అవసరమైన ఉపకరణాలను సమకూర్చాలని దాత కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు సిరమళ్ల గణేశ్ పాల్గొన్నారు.

గండిబాబ్జీకి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

వేపగుంట, న్యూస్‌టుడే: తెదేపా పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీకి అతని అభిమానులు, కార్యకర్తలు సోమవారం ముందస్తు జన్మదిన వేడుకలు జరిపారు. 95వ వార్డు అధ్యక్షులు అయిత ఎర్నిబాబు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు, బాబ్జీ యువసేన కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా విస్తృతస్థాయి సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు గణబాబు, పంచకర్ల రమేశ్ బాబు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ గండిబాబ్జీతో కేకు కట్ చేసి అభినందనలు తెలిపారు.

గండిబాబ్జీతో కలసి కేకు కోస్తున్న ఎమ్మెల్యేలు గణబాబు, పంచకర్ల, బెందాళం అశోక్

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి రైల్వేస్టేషన్ నుంచి సింహాచలం నార్త్ రైల్వే స్టేషన్ మధ్య రైలు పట్టాలపై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు విశాఖ రైల్వే పోలీసులు తెలిపారు. 40-45 ఏళ్ల మధ్య వయసున్న మగ వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడు తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నట్లు వివరించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు విశాఖ రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

పోలీసులపై దౌర్జన్యం

యువకుడికి రిమాండ్

సబ్బవరం, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న పోలీసులపై దౌర్జన్యం చేసి కానిస్టేబుల్‌ను గాయపరిచిన యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ జి.రామచంద్రరావు తెలిపిన వివరాలిలా.. సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో చోడవరం ఎడ్ల వీధికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై తిరుగుతుండగా గస్తీలో ఉన్న కానిస్టేబుల్ చల్లా శ్రీనివాసరావు, హోంగార్డు అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ కిశోర్‌కుమార్ వారిని ఆపడానికి ప్రయత్నించారు. ఆపకుండా వెళ్లిపోవడంతో వారిని పోలీసులు వెంబడించారు. చివరకు సబ్బవరం మండలం గాలిభీమవరం కూడలి వద్ద పట్టుకున్నారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న గొట్టి చరణ్ (22) దౌర్జన్యం చేసి లాఠీ లాక్కుని కానిస్టేబుల్ శ్రీనివాసరావును కొట్టాడు. దీంతో ఆయన కంటికి గాయమైంది. యువకుడిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు వెల్లడించారు.

నర్సింగ్ కళాశాల అనుమతి పునరుద్ధరణ

ఈనాడు, విశాఖపట్నం: సబ్బవరంలోని ప్రథమ తేజ ఎడ్యుకేషనల్ సొసైటీ.. ఫ్లోరెన్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సు నిర్వహణకు అనుమతిస్తూ వైద్యఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలోని క్యూ1 బోన్స్ అండ్ జాయింట్స్ ఆసుపత్రి, కేజీహెచ్‌కు క్లినికల్ అటాచ్‌మెంట్‌కు అవకాశం కల్పించడంతో పాటు సూచించిన నిబంధనలు పాటించాలని ఆదేశించింది. నిబంధనలు పాటించని కారణంగా ఏపీ నర్సింగ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్ గతంలో ఆ కళాశాల అనుమతులు, గుర్తింపు రద్దు చేసింది. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల గుర్తింపు రద్దు చేసింది. అనంతరం ఫ్లోరెన్స్ నర్సింగ్ కళాశాల కొత్త క్లినికల్ అనుబంధాలను పరిశీలించి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని కోరింది. దీనిపై జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తనిఖీలు జరిపారు. ప్రతిపాదిత ఆసుపత్రులను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం అవసరమైన పడకల సంఖ్య, క్లినికల్ సౌకర్యాలు ఉన్నాయని ధ్రువీకరించారు. దీన్ని పరిశీలించి కళాశాల అనుమతులు పునరుద్ధరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ప్రయాణికులు పెరిగారు.. మెట్రో బస్సులు ఆపలేం..!
పీజీఆర్ఎస్ అర్జీకి ఆర్టీసీ అధికారుల సమాధానం

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చాక ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పురుషోత్తపురం బస్‌స్టాప్ వద్ద మెట్రో బస్సులు ఆపడానికి సాధ్యపడదని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేయడంపై పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. పురుషోత్తపురం బస్‌స్టాప్ వద్ద సిటీ మెట్రో బస్సులను ఆపాలని కోరుతూ స్థానిక హెచ్‌బీకాలనీకి చెందిన వడ్డి శ్రీనివాసు జులైలో పీజీఆర్ఎస్‌లో అర్జీ సమర్పించారు. ఈ మేరకు గత నెల 10న జిల్లా ప్రజా రవాణా అధికారి అర్జీకి సమాధానం పంపించారు. పురుషోత్తపురంలోని బస్‌స్టాపుల వద్ద సిటీ, ఆర్డినరీ బస్సులు మాత్రమే ఆగే సదుపాయం ఉందన్నారు. స్త్రీ శక్తి పథకంతో ప్రయాణికుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఇప్పుడు ఆపలేమని స్పష్టం చేశారు. నిత్యం ఉద్యోగాలు, విద్యాలయాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మెట్రో బస్సులను తప్పనిసరిగే నిలిపేలా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గిరిజన గురుకులాన్ని కొనసాగించాలని ఆందోళన

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస గిరిజన గురుకుల బాలుర పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు పోరుబాట పట్టారు. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' పేరిట గురుకులంలో చదువుతున్న 480మంది విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని నిరసిస్తూ సోమవారం పాఠశాల ప్రధాన గేటు ఎదుట గిరిజన సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ మంత్రి బాలరాజు, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జీసీసీ మాజీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, సీపీఎం నాయకులు గంగారావు తరలివచ్చారు.

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
ఇరుముడి
స్క్రీన్-2:
విశ్వనాథ్ అండ్ సన్స్

తెదేపా బలోపేతమే ప్రధాన అజెండా

తెదేపా జోన్-I కో-ఆర్డినేటర్ బెందాళం అశోక్‌ను సత్కరిస్తున్న గండి బాబ్జీ, తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతమే ప్రధాన అజెండాగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పార్టీ జోన్-1 కోఆర్డినేటర్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ సూచించారు. పెందుర్తి తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సోమవారం మీనాక్షి కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఇంటింటి తెదేపా కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల జాబితా, సర్ కార్యక్రమం అంశాలపై దృష్టి సారించాలన్నారు. కూటమి నాయకుల మధ్య చిన్నచిన్న సమస్యలు ఉంటే సర్దుబాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెదేపా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, 95వ వార్డు అధ్యక్షులు అయిత ఎర్నిబాబు, 96వ వార్డు నాయకులు శానాపతి శంకరరావు, ఆవగడ్డ అప్పలనాయుడు, మాజీ కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తికన్నా, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, యువ నాయకులు గండి వంశీ, పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

నేస్తాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ పరిధి దళాయిపాలెం గ్రామంలో శ్రీనేస్తాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం కనులపండువగా నిర్వహించారు. వేద పండితుల మంత్రాల నడుమ నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఆలయగోపురంపై పసిడి కలశ ప్రతిష్ఠాపన చేశారు. ఆలయ గోపురంపై నుంచి వేసిన బూరెలను పట్టుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా భక్తులతో పాటు మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలకు ఏర్పాట్లు

జనసేన శ్రేణులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఈ నెల 2న పండగ వాతావరణంలో నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ గ్రామీణ జిల్లా జనసేన అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. వేడుకల సన్నాహాలపై సోమవారం ఆయన స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. 2న జరిగే కార్యక్రమాలను వెల్లడించారు. వేపగుంట దరి మీనాక్షి కల్యాణ మండపంలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. తొలుత ఉదయం 8 గంటలకు సబ్బవరం కూడలి వద్ద ద్విచక్రవాహన ర్యాలీ ప్రారంభమై పెందుర్తి, వేపగుంట కూడళ్ల మీదుగా మీనాక్షి కల్యాణ మండపానికి చేరుకుంటుందన్నారు. అక్కడ రక్తదాన శిబిరం, కేకు కటింగ్ ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల పార్టీ క్యాడర్‌తో పవన్ కల్యాణ్ వర్చువల్‌గా సమావేశమవుతారన్నారు. జనసేన రాష్ట్ర యువజన విభాగం యాప్ విడుదల కార్యక్రమం ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం సీఎం చంద్రబాబు పోలవరం జలాలు ఉత్తరాంధ్రకు విడుదల చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో అప్పగించిన బాధ్యతలను పార్టీ శ్రేణులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



వాలీబాల్, ముగ్గుల పోటీలకు సన్నాహాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ఈనెల 1, 2 తేదీలలో సబ్బవరం మండలం అమృతపురంలో వాలీబాల్, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ జనసేన అధ్యక్షుడు వెన్నెల నరేష్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సంబంధిత గోడపత్రికలను సోమవారం అమృతపురంలో ఆవిష్కరించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 2న రక్తదాన, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారన్నారు. సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా గ్రామీణ జనసేన కార్యదర్శి గండి దుర్గాప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షుడు సబ్బవరపు రవి, నెక్కళ్ల కెవిన్, పట్నాల హరీష్, రంధి లక్ష్మణ్, కర్రి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

మెరైన్ ఇంజినీరింగ్‌తో మెరుగైన ఉపాధి అవకాశాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: మెరైన్ డిజైన్, మెరైన్ ఇంజినీరింగ్ రంగాల విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలున్నాయని మెరైన్ ఇంజినీరింగ్ నిపుణుడు, ఐఎంయూ కన్సల్టెంట్ ఎన్‌వీ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ) ఆధ్వర్యంలో సోమవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మారిటైమ్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంయూ ఫ్యాకల్టీ డీఎస్‌పీ విద్యాసాగర్, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు. మెరైన్ ఇంజినీరింగ్ రంగంలో ఉన్నత వృత్తిపరమైన అవకాశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డిప్లొమా విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా ఐఎంయూలో ఉన్నత విద్యలో బీటెక్‌లో ప్రవేశించే విధానం, అర్హతలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న మెరైన్ ఇంజినీరింగ్ నిపుణుడు దుర్గాప్రసాద్

రిసార్టుల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రిసార్టుల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన రిసార్టుల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. రిసార్టుల ప్రాంగణంలో పూర్తి స్థాయిలో వెలుతురు ఉండేలా విద్యుత్తు దీపాలు అమర్చాలని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మద్యం తాగడం, మత్తు పదార్థాల వినియోగంపై నిషేధం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అశ్లీల నృత్యాలు, అసభ్యకర కార్యక్రమాలు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని నిర్వాహకులు, రిసార్టులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిర్వాహకులకు సూచనలిస్తున్న పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్

క్రీడలతో మానసిక ఉల్లాసం

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్‌లో మూడురోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలు ఆదివారం సాయంత్రంతో ముగిశాయి. వివిధ విభాగాల్లో నిర్వహించిన స్విమ్మింగ్, త్రోబాల్, సైక్లోథాన్ పోటీల్లో సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీలు ముగింపు కార్యక్రమానికి ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ ఆయస్కాంత జెనా ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతోందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ ఆయస్కాంతజెనా

పారిశుద్ధ్య కార్మికులకు సామగ్రి అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులను ప్రతీ ఒక్కరూ ఆదరించి అక్కున చేర్చుకోవాలని జోనల్ కమిషనరు హెచ్.శంకరరావు అన్నారు. జోనల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె సీసాలు, సబ్బులు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, సచివాలయ కార్యదర్శి భార్గవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సచివాలయాల అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు అందజేస్తున్న జడ్సీ శంకరరావు, తదితరులు

క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: ఇంటర్ సర్వీస్ 74వ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి. ఈస్టర్న్ నేవల్ కమాండుకు చెందిన ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో కమాండు చీఫ్ స్టాఫ్ అధికారి రియర్‌అడ్మిరల్ **గోకుల్‌కృష్ణ దత్తా** ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐఎన్ఎస్ వీరబాహు సారథ్యంలో నగరంలో రెండు ప్రీమియర్ క్రికెట్ మైదానాల్లో పోటీలు కొనసాగుతాయన్నారు. తొలి దశలో సెప్టెంబరు 1 నుంచి 16 వరకు గీతం క్రికెట్ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు, రెండే దశలో సెప్టెంబరు 19 నుంచి 25 వరకు వన్‌డే మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుకు చెందిన జట్లు ఇప్పటికే విశాఖ చేరుకున్నట్లు పేర్కొన్నారు. క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తితో త్రివిధ దళాల జట్లు స్నేహపూర్వకంగా ఆడనున్నాయని వివరించారు.

ఉద్యోగ విరమణ సత్కారం

వేపగుంట, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు జీవితాంతం శాశ్వతంగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. వేపగుంట జడ్పీ పాఠశాలలో పువ్వుల వెంకట అప్పల నరసింహం సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో వీడ్కోలు సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనరసింహం దంపతులను సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు కమలకుమారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అప్పలనరసింహంను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు

ఆయుష్య గణపతి సన్నిధిలో సంకట హర చతుర్థి పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై ఘాట్‌రోడ్డులో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆయుష్య గణపతి ఆలయంలో సోమవారం సాయంత్రం సంకట హర చతుర్థి పూజలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. వేంకటాద్రి ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు గణనాథుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి దుర్వార్చన నిర్వహించారు. విశేష నివేదనలు సమర్పించి హారతులతో ఆరాధించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పీజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు

వేపగుంట, న్యూస్‌టుడే: జోనల్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌కు సోమవారం ఆరు అర్జీలు వచ్చాయి. జడ్సీ హెచ్.శంకరరావు వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చినముషిడివాడలో పాఠశాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని, నాయుడుతోట-మేహాద్రిరిజర్వాయరు రహదారిలో సంతోషిమాత ఆలయం వద్ద మురుగునీరు ప్రవాహం రహదారిపై ఉంటోందని, పెందుర్తి సినిమా థియేటరులో అపరిశుభ్రతలపై చర్యలు తీసుకోవాలని, వెంకటసాయినగర్ సర్వేనంబరు.75లో అక్రమనిర్మాణాలను నిలుపుదల చేయాలని, వెదుళ్లనరవలో ఇంటిపన్నులను తగ్గించాలని, పాపయ్యరాజుపాలెంలో అక్రమనిర్మాణాలను ఆపాలని పలువురు విన్నవించారు. కార్యక్రమంలో అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ యోగా పోటీలకు ఎంపిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బీఎస్సీ (బోటనీ) చదువుతున్న విద్యార్థిని పండూరి జయలక్ష్మి ఆగస్టు 30న విశాఖపట్నం స్వర్ణభారతి స్టేడియంలో జరిగిన 51వ ఆంధ్రప్రదేశ్ యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచింది. దీంతో జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం దక్కించుకుంది. కళాశాల ప్రిన్సిపల్ టీఎంఏ నివేదిత సోమవారం ఆమెను అభినందించారు. జయలక్ష్మి మాట్లాడుతూ తాను తానం బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉండగా నిరంతరం సాధన చేశానన్నారు. అదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తెస్తానన్నారు.

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ నివేదిత

పారిశ్రామిక వ్యర్థాలకు నిప్పు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఏపీఐఐసీకి చెందిన భూముల్లో బీటీరోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తులు పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారు. రాత్రి సమయంలో వ్యర్థాలను లారీలు, వ్యాన్లపై తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేయడంతో పాటు నిప్పు పెడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున ఇక్కడ వ్యర్థాలను డంప్ చేసి నిప్పు పెట్టి వెళ్లిపోవడంతో పరిసరాలను పొగ కమ్మేసింది. అటుగా వెళ్లేవారంతా పొగ కారణంగా ఇబ్బందులు పడడంతో పాటు దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు గతకొంతకాలంగా ఈ ప్రాంతం పారిశ్రామిక వ్యర్థాలతో కాలుష్యమయంగా మారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వ్యర్థాల కారణంగా పశువులు తదితర మూగజీవులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడ వ్యర్థాలను డంప్ చేయకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

భీమిలి

కమనీయం నరహరి నిత్య కల్యాణం



సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా సోమవారం నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ బేడా మండపంలోని వేదికపై ఆసీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ వేడుకను వేడుక జరిపించారు. భక్తులు భారీగా పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: బాలక్షేపుర లేఔట్ (మధురవాడ)లో ప్రధాన పార్కు. పనికిరాని మొక్కలతో కాలిపోయినంగా ఉంది. - రామ్మూర్తి, లేఔట్ వాసి ✓: పార్కు శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: సాగర్‌నగర్‌లో ఇటీవల విద్యుత్తు అధికారులు చెట్ల కొమ్మలు తొలగించి రోడ్డుపై వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - సాగర్‌నగర్ వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: మిథిలాపురి వుడా కాలనీ (మధురవాడ) సత్యసాయి మేన్షన్ అపార్ట్‌మెంట్ దగ్గర స్తంభాలకు వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. - అపార్ట్‌మెంట్ వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -అన్నంనాయుడు, డీఈ

అక్రమ నిర్మాణాల కూల్చివేత



సాగర్‌నగర్ ఎంజీఎం గృహ సముదాయంలో అక్రమ నిర్మాణాలను జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గర్గ్ ఆదేశాల మేరకు జోన్-2 పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది సోమవారం తొలగించారు. ఈ ప్రాంతంలో కొందరు దుకాణాలు నిర్మించడంతో పాటు అనువుగా కట్టడాలు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు చేపట్టారు. ఇదే తరహాలో జీవీఎంసీ అనుమతులు లేకుండా కాలనీలో రహదారులపై నిర్మించిన మిగిలిన నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు. ఎస్‌బీఐ కూడలి నుంచి బీచ్ రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన పలు బడ్డీలను స్వచ్ఛందంగా తొలగించాలని నిర్వాహకులకు సూచించారు. - న్యూస్‌టుడే, సాగర్‌నగర్

తవ్వారు.. వదిలేశారు

జీవీఎంసీ 8వ వార్డు పరిధి గొల్లల ఎండాడ, దసపల్లా లేఔట్, రాజీవ్‌నగర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో గోతులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రెండు నెలల కిందట తాగునీటి పైపులైన్ మరమ్మతుల కోసం తవ్వి పనులు పూర్తి చేసిన అనంతరం వాటిని పూడ్చలేదు. ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదచారులు, చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎండాడ

సీసీ రోడ్డు పూర్తి చేయాలని వినతి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోన్ పరిధిలో వద్ద అసంపూర్తిగా ఉన్న సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు భీమిలి జోనల్ కార్యాలయంలో జెడ్సీ ఎం. విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కె.పద్మావతి, ఎల్.మనోజ్‌కుమార్, ఎం.ఫల్గుణరావు, పి.లీలాకుమారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా పందిరిరాట ఏర్పాటు

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాల పందిరిరాటను పెద నాగమయ్యపాలెం గ్రామస్థులు సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు పాల్గొని సంప్రదాయబద్ధంగా పూజలు చేసి రాట వేశారు.

అనాథ బాలలకు అన్నదానం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తాళ్లవలసలోని అనాథల సంరక్షణ కేంద్రంలోని బాలలకు తెదేపా భీమిలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్, జీవీఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, రమేశ్ దంపతులు సోమవారం అన్నదానం చేశారు. బాలలకు భోజనాలు పెట్టి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు చంటి, త్రినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దాతలు

ప్రమాదకరంగా మట్టికుప్ప

మధురవాడ, న్యూస్‌టుడే: రెవెన్యూ కాలనీ నుంచి పనోరమహిల్స్‌కు వెళ్లే రోడ్డులో విద్యుత్తు పనుల కోసం ఏడాది క్రితం తవ్విన గొయ్యి వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. సంబంధిత పనుల కోసం తీసిన మట్టిని రోడ్డుపై కుప్పగా పోసి వదిలేయడంతో అటుగా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వస్తూ మట్టిని గమనించక అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి గొయ్యిని పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

పనోరమ హిల్స్ సమీపంలో..

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

కిరణ్ కుమార్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం బాబానగర్ కాలనీకి చెందిన కిరణ్‌కుమార్ పాణిగ్రాహి(32) అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని పీఎంపాలెం స్టేషన్ హెచ్‌సీ బి.నరసింహమూర్తి తెలిపారు. ఓ ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్న కిరణ్‌కుమార్ రెండేళ్లుగా భార్యకు దూరంగా ఉంటున్నారు. గత నెల 29న విధులకు వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని రావడంతో పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించారు. సీఐ బాలకృష్ణ ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

'వెలుగొండ'కు సుబ్బయ్య పేరు పెట్టడం హర్షణీయం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: వెలుగొండ ప్రాజెక్టుకు సీపీఐ నేత, మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య పేరు పెట్టడం హర్షణీయమని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు అన్నారు. తగరపువలస ప్రధాన రోడ్డులోని సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అప్పలరాజు, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ ఏరియా కార్యదర్శి రాంబాబు

భీమిలి ఎంపీడీవోగా నగేశ్

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి ఎంపీడీవోగా **వి.నగేశ్‌**ను నియమిస్తూ జడ్పీ సీఈవో సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఎంపీడీవో నరసింహరావు ఉద్యోగ విరమణ నేపథ్యంలో కార్యాలయ పరిపాలనాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నగేశ్‌కు ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

జాతీయ యోగాసన పోటీలకు ఎంపిక

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జేజే పవర్ జిమ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో రాణించి త్వరలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ మేరకు భీమిలి జేజే పవర్ జిమ్ తరఫున మల్లేటి మౌనిక, కడమంటి రోహిత్‌కుమార్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ట్రైనర్ నల్లా శ్రీనివాసరావు తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులతో శిక్షకుడు

PUBLIC NOTICE

My clients **Annepu Radha Krishna and P Shamili both are residing at Visakhapatnam.**

My client instructed me to issue this general notice informing the public that, My client intends to purchase the Schedule property from M/s. ARK CONSTRUCTIONS rep by its Managing Partner Sri. Aleti Krishna Chaitanya S/o. Venkata Sai Prasad they acquired the property under a Regd. Sale Deed dated 09-07-2025 vide Doc. No. 6130/2025 regd. at Madhurawada S.R.O., from Satti Surya Sindhu and others ever since they has been uninterrupted possession and enjoyment of the schedule properties.

Hence any person having objections, claim, interest over the below said schedule properties may inform me or my clients within 7 days from the date of this publication, failing which, my clients will treat that there are no objections and proceed with the sale transaction.

SCHEDULE OF THE PROPERTIES

All that site measuring an extent of 622.22 Sq.yds or 520.25 Sq.mts being Plot Nos. 87 & 88 of " Sai Priya Layout" approved by VUDA vide L.P.No. 8/2000 in Rc.No. 603/96/G3 dated 18-04-2000, covered by S.Nos. 224/2LA Part, 224/2Lc Part of Madhurawada Village, within the Limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam District **Boundaries of Site:** **East:** Plot No. 89, **South:** 60 Feet Wide Road Including Drain, **West:** Plot No. 86, **North:** Plot Nos. 81 and 82

B. ANANTHA LAKSHMI, ADVOCATE
Opp. Sowndarya Shoppee, Carshed Jn., Madhurawada, Visakhapatnam-41, **Mobile: 9963234888**

ఘనంగా తెలుగు వెలుగుల మహోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి కళాసాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం తెలుగు వెలుగుల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాసాహితి సంస్థ అధ్యక్షుడు పి.రాజేంద్రప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న 22 మంది కవులు, కళాకారులు, తెలుగు భాషా పండితులను సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో ఎం.శివరాణి చేతుల మీదుగా పి.నిర్మల రాజు, డి.ఎస్.కుమార్, కె.ప్రేమానందరావు, కె.శంకరరావు, ఎం.రూపకుమారి, ఎం.తిరుమల శ్రీదేవి, ఎం.అరుంధతి, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్‌లను సన్మానించారు. వ్యాసరచన, తెలుగు గీతాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎన్.ఎల్.రావు, విశ్రాంత ఇండియన్ బ్యాంక్ రీజనల్ మేనేజరు బి.చెన్నయ్యశెట్టి, విద్యావేత్త పి.సూరిబాబు, కళాసాహితి ప్రతినిధులు ఎల్.ఆదినారాయణ, ఎం.లక్ష్మణరావు, పి.ఎర్రయ్య రెడ్డి పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న కవులు, కళాకారులు, తెలుగు భాషా పండితులు

గిరిజన గురుకులాన్ని కొనసాగించాలని ఆందోళన

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస గిరిజన గురుకుల బాలుర పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు పోరుబాట పట్టారు. 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' పేరిట గురుకులంలో చదువుతున్న 480మంది విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని నిరసిస్తూ సోమవారం పాఠశాల ప్రధాన గేటు ఎదుట గిరిజన సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ మంత్రి బాలరాజు, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జీసీసీ మాజీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, సీపీఎం నాయకులు గంగారావు తరలివచ్చారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పాఠశాల విషయంలో ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. విద్యార్థులను ఆకస్మాత్తుగా ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల పలు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్, ఏసీపీలు వెంకటరావు, అప్పలరాజు ఆందోళన చేస్తున్న నేతలతో చర్చలు జరిపారు. విద్యార్థులంతా ఇక్కడే తమ చదువును కొనసాగించేలా ప్రభుత్వం జీవో ఇచ్చే వరకూ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రాత్రి అయినా వారంతా ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన కొనసాగించారు. రాత్రి నిద్రించేందుకు తెచ్చిన పరుపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నప్పటికీ వెనకడుగు వేయలేదు. విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానిక నేతలు భోజనాలు సమకూర్చారు.

గురుకులం ప్రధాన గేటు వద్ద బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు, వైకాపా నేతలు

మధురవాడ జోన్ పీజీఆర్ఎస్‌కు 28 వినతులు

అర్జీలను స్వీకరిస్తున్న జెడ్సీ అయ్యప్పనాయుడు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ మధురవాడ జోన్ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. జెడ్సీ అయ్యప్పనాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 5వ వార్డు శివశక్తినగర్ శ్మశానవాటికలో శిథిలాలను తొలగించాలని, 8వ వార్డు వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని ఎన్టీఆర్‌కాలనీ బ్లాక్ నెంబర్-3 వద్ద యూజీడీ పొంగిపొర్లుతోందని, ఎండాడ మంచుకొండ లేఔట్‌లో వీధి దీపాలు వెలగడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, అన్నంరాజునగర్ లేఔట్‌లో మురుగు రహదారులపై ప్రవహిస్తోందని స్థానికులు తెలిపారు. బింద్రానగర్ షిప్‌యార్డ్ లేఔట్‌లోని పార్కు స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పీఎంపాలెం రామాలయం ఎదురుగా ఉన్న హెచ్‌పీసీఎల్ లేఔట్‌లో 30 రోజులుగా తాగునీరు రావడం లేదని, 6వ వార్డు 44వ సచివాలయం సమయానికి తెరవడం లేదని, మారికవలస ఓజోన్‌వ్యాలీ సమీపంలో ఓ సంస్థ కబేళా కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను జెడ్సీ ఆదేశించారు.

'ప్రేమోదయం' కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

అక్షయపాత్ర ఆధునిక వంటశాలను పరిశీలిస్తున్న నారా లోకేశ్ తదితరులు

ఆనందపురం, న్యూస్‌టుడే: విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం, సమాజ సేవలను ఒకే వేదికపై అందించేందుకు గంభీరం ఐఐఎంపీ రోడ్డులో ఏర్పాటు చేసిన 'ప్రేమోదయం' సమగ్ర సేవా కేంద్రాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం ప్రారంభించారు. సుమారు ఆరు ఎకరాల్లో పద్మశ్రీ డాక్టర్ సుంకర వెంకట ఆదినారాయణ కుటుంబీకుల సహకారం, విరాళంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయా సంస్థల నిర్వాహకులు వెల్లడించారు. ముందుగా హరేకృష్ణ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు నిష్కించన భక్తదాస, సుంకరి శశికిరణ్, డాక్టర్ రొక్కం శశిప్రభ మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి హరేకృష్ణ వైకుంఠం ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ రాధామదన్‌మోహన్ స్వామి ఆలయంలో ఆయనతో పూజ చేయించారు. అనంతరం అక్షయపాత్ర ఫౌండేషన్ కేంద్రీకృత ఆధునిక వంటశాలను మంత్రి సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఆహారం అధునాతన యంత్రాలతో తయారీని గురించి నిర్వాహకులు వివరించారు. అనంతరం శ్రీరాధకృష్ణ ఆలయానికి భూమి పూజ నిర్వహించారు.

నరసింహారావు సేవలు ఎనలేనివి

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి ఎంపీడీవో నరసింహారావు ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం ఆయన్ను పలువురు ఘనంగా సత్కరించారు. ఎంపీపీ డి.సూర్యనారాయణరాజు, ఉప ఎంపీపీ బోని బంగారునాయుడు, ఉప ఎంపీడీవోలు రమేశ్‌నాయుడు, కీర్తిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సత్కరించారు. వివిధ మండలాల్లో 42 ఏళ్ల పాటు విశేష సేవలందించారని వక్తలు కొనియాడారు. ఎంఈవో శివరాణి చౌదరి, ఏఈలు పట్నాయక్, విజయ్, కవి, రచయిత కాశీ శ్రీనివాసరావు మాస్టారు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నరసింహారావు దంపతులను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు

మధుసూదనరావుకు ఘన సత్కారం

కొమ్మాది, న్యూస్‌టుడే: బక్కన్నపాలెం ఏపీఎస్పీ 16వ బెటాలియన్‌లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న మధుసూదనరావుకు సోమవారం రాత్రి అధికారులు వీడ్కోలు సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమాండెంట్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పోలీసుశాఖలో సవాళ్లను ఎదుర్కొంటూ విధి నిర్వహణలో మధుసూదనరావు కనబరిచిన క్రమశిక్షణ భావితరాల పోలీసులకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పలువురు అధికారులు ఆయనతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం మధుసూదనరావు దంపతులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

మధుసూదనరావు దంపతులను సత్కరిస్తున్న కమాండెంట్ అనిల్ కుమార్ తదితరులు

(c) eenadu

విశాఖ తూర్పు

మానసిక ఆసుపత్రి నుంచి మహిళ అదృశ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ అదృశ్యమైంది. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లా చింతలపూడి ఆంథోనినగర్ ప్రాంతానికి చెందిన మహిళ (35) బీఎడ్ పూర్తిచేశారు. నాలుగేళ్లుగా మానసిక సమస్యతో బాధపడుతున్నారు. ఇటీవల సమస్య పెరగడంతో గత నెల 13న కుటుంబ సభ్యులు విశాఖ మానసిక ఆసుపత్రిలో చేర్పించారు. ఇక్కడ చికిత్స పొందుతూ గత నెల 29న అదృశ్యమయ్యారు. ఈ మేరకు బాధితురాలి తల్లి మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఎల్.అప్పలనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాదర్బార్‌కు వినతులు

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. అదనపు కమిషనర్ దాట్ల కీర్తి అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరం వాటిని పరిష్కరించాలని సూచించారు. శాఖాపరంగా తీసుకున్న చర్యలను గడువులోగా అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌కు కేవలం రెండు వినతులు రావడంపై విమర్శలొస్తున్నాయి. ఎస్టేటు అధికారి దయానిధి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎంవీపీ కాలనీ: 9908062434

మద్దిలపాలెం: 9912120229

ఎంవీపీకాలనీ, న్యూస్‌టుడే ?: వెంకోజీపాలెం-ఇసుకతోట సర్వీసురోడ్డులో కర్రలు, ఇతర వస్తువులు పెడుతున్నారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోంది. – వి. కిరణ్‌కుమార్ ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రామ్మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ

?: ఎంవీపీ సెక్టార్-7లో సమయపాలన పాటించకుండా కుళాయిలను వదులుతున్నారు. – ఆర్.ఎస్.రాజులమ్మ ✓: సమస్యను పరిష్కరిస్తాం. – కల్యాణి, ఏఈ

?: ఉషోదయ కూడలి ప్రాంతంలో రోడ్ల పక్కనే చెత్త వేస్తున్నారు. – సీహెచ్ రాజు ✓: చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: ఎంవీపీ డీఆర్‌డీఏ ప్రాంతంలో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – పి. శ్రీనివాసరావు ✓: మరమ్మతులు చేయిస్తాం. – ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే ?: హెచ్‌బీకాలనీ స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంతాల్లో పదిరోజుల నుంచి వీధి దీపాలు వెలగడంలేదు. – ప్రకాష్ ✓: వెలిగేలా చూస్తాం. – ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్

?: ఇసుకతోట రజకవీధి ప్రాంతంలోని కాలువలను శుభ్రం చేయడం లేదు. – మూర్తి ✓: పూడిక తీయిస్తాం. – సూరిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే ?: 13వ వార్డు కామాక్షినగర్ శివారులో మూడు వీధి దీపాలు పనిచేయడం లేదు. – రమేష్, కామాక్షినగర్ ✓: మరమ్మతులు చేయిస్తాం. – రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే ?: పాతడెయిరీఫారం కూడలి నాటుకోళ్ల సంత ఎదురుగా సామాజిక మరుగుదొడ్లను మూసేశారు. – వెంకటేష్, ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – శివస్వామి నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: విశాలాక్షినగర్ కైలాసగిరి కూడలి నుంచి హనుమంతువాక భక్తతుకారం రామాలయం వరకు ప్రధాన రహదారిలో గోతులు పడ్డాయి. – శ్రీనివాస్ ✓: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. – చంద్రమౌళి, డీఈ.

స్పందనకు వందన

స్వర్ణభారతి(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 22వ వార్డు సిద్ధార్థనగర్, న్యూరేసపువానిపాలెం ప్రాంతాల్లోని కాలువల్లో మురుగు నిలిచిపోతోందని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్పందించారు. సిబ్బంది చేత పూడిక తీయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఆరిలోవ అంబేడ్కర్ కూడలి నుంచి టీవీసీ పాయింట్ వరకు ఇరుకుదారిలో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర స్పందించారు. సిబ్బందితో వాహనాలను అక్కడి నుంచి తొలగించారు.

'హియరింగ్' 50 శాతమే పూర్తి

కొనసాగుతున్న 'సర్' ప్రక్రియ

సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏఆర్‌వోలు

ఎంవీపీకాలనీ, న్యూస్‌టుడే

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నియోజకవర్గంలో కొనసాగుతోంది. సుమారు 280 మంది బీఎల్‌వోలు, 13 మంది సూపర్‌వైజర్లు 30, మంది ఏఈఆర్‌వోలు, ఈఆర్‌వోలతో పాటు మండల స్థాయిలో ఎన్నికల డీటీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర అధికారులకు కలిసి సుమారు 350మంది పని చేస్తున్నారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. జులై నెలాఖరు నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించారు. నెల రోజుల్లో అంటే ఆగస్టు నెలాఖరు వరకు 25,135 మందికి నోటీసులు ఇచ్చి హియరింగ్ చేపట్టారు. దీనికి కేవలం 50శాతం మంది హాజరయ్యారు. దీంతో ఎన్నికల కమిషన్ ఈనెల 28వరకు గడువు పొడిగించింది.

■ **ఓటర్లు ఇలా..:** ముసాయిదా ఓటర్ల జాబితా ముందు తూర్పు నియోజకవర్గంలో 2,92,227 మంది ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకటించిన తరువాత 2,57,970 మందికి చేరుకున్నారు. అంటే 34,257 మంది తగ్గారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య 282 నుంచి 285కి పెరిగింది. వివరాలు సరిగా లేని 25,135 మందికి నోటీసులు ఇచ్చారు. వారిలో 13వేల మందికి హియరింగ్ పూర్తి చేశారు.

■ **వాట్సప్ వీడియో కాల్‌లో..:** లక్ష్య సాధన కోసం అధికారులు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. ఏఆర్‌వోలు వాట్సప్ వీడియోకాల్ ద్వారా ఓటర్ల హియరింగ్ ప్రక్రియ చేపడుతున్నారు. ఓటరు ఉద్యోగ రీత్యా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబయి వంటి ప్రాంతాల్లో ఉంటే సంబంధిత పత్రాలను పరిశీలించి వాట్సప్ వీడియోకాల్ ద్వారా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. అటువంటి వారికి ప్రత్యక్షంగా హాజరుకాకుండా మినహాయింపు ఇచ్చారు.

■ **విదేశాల్లో ఉన్నామంటూ..:** స్థానికంగా లేని కొందరు ఓటర్లకు బదులు వారి బంధువులు నోటీసులు తీసుకున్నారు. ఇప్పుడు ఫోన్ చేస్తే తాము విదేశాల్లో ఉన్నామంటూ బీఎల్‌వోలకు చెబుతున్నారు. అటువంటి వారి ఓట్లు జాబితా నుంచి తొలగించే అవకాశముందని బీఎల్ఓలు పేర్కొంటున్నారు.

■ **తరచూ సమీక్షలు:** 'సర్' ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులతోపాటు క్షేత్రస్థాయి సిబ్బంది శ్రమిస్తున్నారు. ఈఆర్‌వో బీఎస్ సునీత తరచూ ఏఆర్‌వోలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. హియరింగ్‌కు గడువు పొడిగించడంతో కనీసం 80శాతం పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

'సర్'లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నోటీసుల జారీ, హియరింగ్ నిర్వహణ, క్లెయిమ్‌ల పెండింగ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పురోగతి తక్కువగా ఉన్న ఏఈఆర్‌వోలతో మాట్లాడి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నోటీసులు జారీ చేసిన వారితో హియరింగ్ నిర్వహించాలని.. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు బాధ్యత తీసుకుని నాయకత్వం వహించాలన్నారు. కొత్త ఓటరు నమోదు కోసం వచ్చే ఫారం-6 దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫారం-7 దరఖాస్తుల తాజా స్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీసీ బాధ్యతల స్వీకరణ

జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు మొక్క అందజేస్తున్న ఏడీసీ రమేష్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయం)గా కె.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఆయన కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కలిశారు. సమర్థంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఉండటంతో మరిన్ని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

అడ్డుగా వేసి..అవస్థలు పెంచి..

పదోవార్డు ఎస్ఐజీనగర్ రామాలయం ఎదురువీధి కొండవాలు ప్రాంతంలో ఇటీవల సీసీ రోడ్లు నిర్మించారు. పనులు పూర్తయి నెలరోజులైనా రహదారి నిర్మాణ వ్యర్థాలను తొలగించకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇరుకు దారిలో ఒక వాహనం వెళితే రెండో దానికి కష్టంగా ఉంటోంది. అంబులెన్స్‌లు రాలేకపోతున్నాయి. తక్షణం నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విశాలాక్షినగర్

రక్షణ గోడ.. నాణ్యత గాలికి..

పదోవార్డు పరిధి పాతడెయిరీఫారం కూడలి వరకు ప్రధాన గెడ్డ వద్ద నిర్మిస్తున్న రక్షణ గోడ పనుల్లో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి. రక్షణగోడ నిర్మించిన నాటి నుంచి నీటితో తడపటం(క్యూరింగ్) చేయాలి. లేకపోతే తక్కువ వ్యవధిలో పగళ్లు వచ్చే ప్రమాదం ఉంది. గుత్తేదారు నిర్మించడం వరకే తనపని అని, నీటితో తడపడం తన పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఇందిరానగర్(విశాలాక్షినగర్)

సమతా కూడలి..ఆకర్షణీయంగా..

సమతా కూడలిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచనల మేరకు ఫౌంటెయిన్ నిర్మాణం ప్రారంభించారు. కూడలిలోని మట్టిని తొలగించి చదును చూస్తున్నారు. ఇక్కడ ఫౌంటెయిన్‌తోపాటు లాన్ అభివృద్ధి చేయనున్నారు. ఇది పూర్తయితే ఎంవీపీకాలనీలోని అన్ని కూడళ్లలో ఫౌంటెయిన్లు ఏర్పాటు చేసినట్టు అవుతుంది. – న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

పైపు లీకైతే..తాగునీరు కలుషితమే..!

పెదగదిలి, చినగదిలి కొండవాలు ప్రాంతానికి తాగునీరు సరఫరా చేస్తున్న పైపులు మురుగు కాలువలో ఉన్నాయి. చినగదిలి కూడలిలోని పంపుహౌస్ ద్వారా కొండ మీదకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రధాన పైపులైనుకు అనుసంధానంగా ఉన్న పైపులు మురుగునీటిలో ఉన్నాయి. వాటి జాయింట్ల వద్ద లీకైతే మురుగు తాగునీరులో కలిసే అవకాశం ఉంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరతున్నారు. – న్యూస్‌టుడే, చినగదిలి (ఆరిలోవ)

నాలుగు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రామ్‌నగర్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని సాగర్‌నగర్ ఇస్కాన్ ఆలయ నూతన ప్రాంగణంలో ఈ నెల 3 నుంచి 6 వరకు నాలుగు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి మహా సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ విశాఖపట్నం అధ్యక్షుడు సాంబ దాస్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 3న మాయాపూర్ భక్తుల భజనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మాతాజీ నితాయి సేవిని మాట్లాడుతూ 4న పర్వదినం సందర్భంగా ఉదయం అఖండ హరినామ సంకీర్తన, సాయంత్రం 4 గంటలకు ఉట్లోత్సవం, అదే రోజు రాత్రి 108 దివ్య దీపాలతో మంగళహారతి కార్యక్రమం జరుగుతుందన్నారు. 5న నందోత్సవం, శ్రీల ప్రభుపాద విగ్రహానికి అభిషేకం, లీలామృతం, 6న భజనలు, కీర్తనలు, కృష్ణలీలపై నాటకం, తెలుగులో ప్రవచనం, హారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈసారి ఉత్సవాల్లో రాధాకృష్ణుల అలంకరణకు బృందావనం నుంచి స్వామివారి వస్త్రాభరణాలను తెప్పించినట్లు తెలిపారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సాంబదాస్, నితాయి సేవిని, తదితరులు

త్రివిధ దళాల క్రికెట్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

పోటీల ప్రారంభోత్సవంలో ఈఎన్‌సీ సీఎస్‌వో రియర్ అడ్మిరల్ గోకుల్‌కృష్ణ దత్తా, తదితరులు

సింధియా, న్యూస్‌టుడే: త్రివిధ దళాల ఇంటర్ సర్వీస్ 74వ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి. ఈస్టర్న్ నేవల్ కమాండుకు చెందిన ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో కమాండు చీఫ్ స్టాఫ్ అధికారి రియర్‌అడ్మిరల్ గోకుల్‌కృష్ణ దత్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐఎన్ఎస్ వీరబాహు సారథ్యంలో నగరంలోని రెండు మైదానాల్లో పోటీలు జరుగుతాయన్నారు. తొలి దశలో.. సెప్టెంబరు 1 నుంచి 16 వరకు గీతం క్రికెట్ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు, రెండే దశలో సెప్టెంబరు 19 నుంచి 25 వరకు వన్‌డే మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుకు చెందిన జట్లు ఇప్పటికే విశాఖ చేరుకున్నాయన్నారు. క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తితో త్రివిధ దళాల జట్లు స్నేహపూర్వకంగా ఆడనున్నాయని వివరించారు.

ఆచార్య విజయమోహన్ సేవలు ప్రశంసనీయం

ఆచార్య విజయమోహన్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గణబాబు తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యాయామ విద్య విభాగానికి ఆచార్య ఎన్.విజయమోహన్ అందించిన సేవలు ప్రశంసనీయమని వక్తులు కొనియాడారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఏయూ కోదండరామయ్య సెమినార్ హాల్‌లో సత్కార సభ ఏర్పాటు చేశారు. విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి అధ్యక్షత వహించారు. రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్ ఆచార్య విజయమోహన్ క్రీడల అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. పశ్చిమ ఎమ్మెల్యే, విశాఖ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గణబాబు మాట్లాడుతూ క్రీడల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గుర్తింపు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పలువురు ఆచార్యులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఆచార్య విజయమోహన్‌ను సత్కరించి అభినందించారు. పూర్వ వీసీలు ఆచార్య జీఎస్ఎన్ రాజు, ఆచార్య నాగేశ్వరరావు, ఆచార్య బీల సత్యనారాయణ, ఆచార్య ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యే రామునాయుడు, విశాఖ ఒలింపిక్ అసోసియేషన్ ఛైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'హామీని ప్రభుత్వం విస్మరించడం సరికాదు'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మారికవలస గిరిజన గురుకుల పాఠశాలను కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కేఎస్వీ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మారిక వలసలోనే బాలురు, బాలికలకు వేర్వేరుగా గిరిజన గురుకులాన్ని నిర్వహిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించడం దారుణమన్నారు. గురుకులం భవనాన్ని ప్రయివేట్ సంస్థకు అప్పగించాలని చూస్తోందని ఆరోపించారు. ప్రయివేట్ సంస్థకు ప్రభుత్వ భూమిని కేటాయించాలి గాని, విద్యార్థులను తరలించి గురుకుల భవనాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: హెచ్‌బీకాలనీ 11కేవీ విద్యుత్తు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సింహాద్రిపురం, డాక్టర్స్‌కాలనీ, స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-1 ఇ.ఇ. పి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

స్పా ముసుగులో వ్యభిచారం

గాజువాక, న్యూస్‌టుడే: చినగంట్యాడలోని ఓ స్పా సెంటర్‌లో వ్యభిచారం జరుగుతోందని ఫిర్యాదులు రావడంతో గాజువాక పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం రాత్రి సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో మైమి ఆయుర్వేదిక్, థాయ్ స్పా కేంద్రంపై సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీ చేయగా వివిధ గదుల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 9మంది మహిళలు, విటులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులు రింకు, రాయ్, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యంలను అరెస్టు చేశారు.

ఉక్కు సీఎండీకి అదనపు బాధ్యతలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కు సీఎండీ ఎంఎన్‌వీఎస్ ప్రభాకర్‌కి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉక్కు మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈస్టర్న్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్(ఈఐఎల్), బిస్రా స్టోన్ లైమ్ కంపెనీ లిమిటెడ్(బీఎస్ఎల్‌సీ)కంపెనీలకు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి సుబేందు హోతా ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఈ పదవిలో ఏడాది పాటు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగనున్నారు.

నీటి అవసరాలకు రిజర్వాయర్లు నిర్మించాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పోలవరం ఎడమ కాలువ పూర్తిచేసి విశాఖ ప్రజల నీటి అవసరాలకు రిజర్వాయర్లు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం పిఠాపురంకాలనీలోని సీతారాం ఏచూరి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సెప్టెంబరు 2న గోదావరి నీటిని పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తెచ్చి జలహారతి ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. తాత్కాలికగా కాకుండా విశాఖ ప్రజల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. వర్షాలు లేకపోవడంతో గంభీరం, ముడసర్లోవ, మేహాద్రిగెడ్డ, తాటిపూడి, రైవాడ జలాశయాలు అడుగంటిపోతున్నాయన్నారు. ఈ పరిస్థితి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విశాఖ, అనకాపల్లి జిల్లాలకు గోదావరి జలాలు తీసుకొస్తున్నట్లు చంద్రబాబు హడావుడి చేస్తున్నారన్నారు. విశాఖ ప్రజలు, పరిశ్రమలకు తీవ్ర నీటి సమస్యను సృష్టించే డేటా సెంటర్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్కేఎస్వీకుమార్, పి.మణి, బి.జగన్, వి.కృష్ణారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

పోర్టల్‌లో విశాఖ ఉక్కు వేలం ఆస్తుల వివరాలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు సంబంధించిన భూములు, ఇతర ఆస్తుల నగదీకరణ ప్రక్రియకు సంబంధించి నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్(ఎన్ఎల్ఎంసీ) ఆధ్వర్యంలో ఈ-నివిదా ఆన్‌లైన్, ఈ-ప్రొక్యూర్‌మెంటు, ఈ-ఆక్షన్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. వీటి ద్వారా బిడ్డర్లు నమోదు చేసుకొని ఆన్‌లైన్ వేలాల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి గల బిడ్డర్లకు ప్రతి సోమవారం, గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్ర సాహిత్యం అభివృద్ధికి ఆరుద్ర ఎనలేని కృషి

ఆరుద్ర విగ్రహం వద్ద సత్యనారాయణ మూర్తి, తదితరులు

రామ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రముఖకవి, రచయిత ఆరుద్ర జయంతిని సోమవారం బీచ్‌రోడ్డు వైఎంసీఏ వద్ద నిర్వహించారు. డాక్టర్ కొచ్చెర్లకోట సత్యనారాయణ మూర్తి, పద్యకవి చిన సూర్యనారాయణ, చేబియ్యం రవిమోహన్, పరవస్తు సూరి ఆరుద్ర విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆరుద్ర సమగ్ర ఆంధ్ర సాహిత్యం వంటి మహత్తర గ్రంథాన్ని రచించి తెలుగు సాహిత్య చరిత్రను భావితరాలకు అందించారని కొనియాడారు. తెలుగు భాష, సాహిత్యంపై ఆయన చేసిన పరిశోధన అపూర్వమని పేర్కొన్నారు.

ఇక్కడ జలకళ.. అక్కడ అడుగంటే..

కొండపైకి ఏర్పాటు చేసిన పైపులు

చినగదిలి (ఆరిలోవ), న్యూస్‌టుడే

అవి రెండు వార్డులు.. పక్కపక్కనే ఉన్నాయి.. ఒక దాంట్లో పొదుపుగా నీరు వాడుకోవడంతో వర్షాభావ పరిస్థితుల్లోనూ ఇంటింటికీ జలం అందుతోంది. మరో వార్డులో ఇష్టానుసారంగా బోర్లు తవ్వేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి గుక్కెడు జలం దొరక్క స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

★ జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి, చినగదిలి, సాలిపేట, ఈశ్వరదేవినగర్ కొండవాలు నివాసితులను పైలట్ స్కీం ఆదుకుంటోంది. జీవీఎంసీ నిధులతో రెండేళ్ల కిందట ఇక్కడ ఐదు బోరుబావులు తవ్వించారు. ఈ ప్రాంతంలోని సుమారు 5వేల మంది జనాభాకు వీటి ద్వారా నీరు అందిస్తున్నారు. కొండ కింద నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో వీటిని తవ్వించారు. మోటార్లతో కొండమీదకు పైపులైన్ల ద్వారా పంపుతున్నారు. వీధుల్లో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ట్యాంకులు నింపుతున్నారని, 24 గంటలూ నీటి లభ్యత ఉందని స్థానికులు తెలిపారు. ఒక్కో బోరు బావి నుంచి సుమారు 20 నుంచి 30 కుటుంబాలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

అందుబాటులో ఉన్న సింటెక్స్ ట్యాంకు

★ ఇదిలా ఉండగా 11వ వార్డు గాంధీనగర్, బాలాజీనగర్, డ్రైవర్స్ కాలనీ, ముస్తఫా కాలనీ, వివేకానంద కాలనీల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పనిచేయడం లేదు. ఈ ప్రాంతంలో భూగర్భ జలం అడుగంటడానికి ఎక్కువ బోర్లు తవ్వడమే కారణమని చెబుతున్నారు. దగ్గర దగ్గరగా బోర్లు వేయడం, ఒక ఇంట్లో 200 అడుగులు లోతు తవ్విస్తే పక్కనే ఉన్న నివాసితులు పోటీగా 300 అడుగుల లోతు వరకు తవ్వుతున్నారు. అపార్టుమెంటులో అయితే 500 అడుగుల వరకు తవ్వేస్తున్నారు. ఫలితంగా తాగునీరు, వాడుకనీటి కోసం ఇక్కడి నివాసితులు అల్లాడుతున్నారు. ఈ కాలనీల్లో బోరుబావులు తవ్వకాన్ని నియంత్రించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గిరిజన గురుకులాన్ని కొనసాగించాలని ఆందోళన

గురుకులం ప్రధాన గేటు వద్ద బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు, వైకాపా నేతలు

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస గిరిజన గురుకుల బాలుర పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు పోరుబాట పట్టారు. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' పేరిట గురుకులంలో చదువుతున్న 480మంది విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని నిరసిస్తూ సోమవారం పాఠశాల ప్రధాన గేటు ఎదుట గిరిజన సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ మంత్రి బాలరాజు, జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జీసీసీ మాజీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, సీపీఎం నాయకులు గంగారావు తరలివచ్చారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పాఠశాల విషయంలో ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. విద్యార్థులను ఆకస్మాత్తుగా ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల పలు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్, ఏసీపీలు వెంకటరావు, అప్పలరాజు ఆందోళన చేస్తున్న నేతలతో చర్చలు జరిపారు. విద్యార్థులంతా ఇక్కడే తమ చదువును కొనసాగించేలా ప్రభుత్వం జీవో ఇచ్చే వరకూ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రాత్రి అయినా వారంతా ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన కొనసాగించారు. రాత్రి నిద్రించేందుకు తెచ్చిన పరుపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నప్పటికీ వెనకడుగు వేయలేదు. విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానిక నేతలు భోజనాలు సమకూర్చారు.

పీఆర్‌సీ ఏర్పాటు చేయాల్సిందే

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వేతన సవరణ కమిటీ (పీఆర్‌సీ) ఏర్పాటుతో సహా పలు డిమాండ్ల సాధనకు సోమవారం ఏపీ ఐకాస అమరావతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు ఆందోళన చేపట్టి డీఆర్వో విశ్వేశ్వర నాయుడిని కలిసి కార్యాచరణ నోటీసు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ సిఫార్సులు అమల్లోకి వచ్చే వరకు మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న అయిదు డీఏలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతున్న ఏపీ ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుపై పలువురు చేస్తున్న వ్యాఖ్యలను వారు ఖండించారు. ఏపీ ఐకాస జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎస్ఏ త్రినాధరావు, పి.శ్యామ్‌ప్రసాద్, వీవీవీఆర్‌వీ సత్యనారాయణ, అప్పలరాజు, శ్రీనివాసరావు, శైలజ పాణిగ్రహి, బీవీరాణి, రవిశంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబరు 1 నుంచి 5 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం, మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలపడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు.

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతడెయిరీఫారం విద్యుత్ లైటింగ్ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. లక్ష్మీగణపతి హోమం, కలశ స్థాపన, హరేరామ హరేకృష్ణ అఖండ నామపారాయణం, సాయంత్రం భక్తిగీతాల భజన కార్యక్రమం చేపట్టారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఏడీసీ బాధ్యతల స్వీకరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయం)గా కె.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఆయన కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కలిశారు. సమర్థంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఉండటంతో మరిన్ని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు మొక్క అందజేస్తున్న ఏడీసీ రమేష్

ల్యాబ్ టెక్నీషియన్ దురుసు ప్రవర్తనపై ఆగ్రహం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: 'సోమవారం ఆసుపత్రికి ఎక్కువ మంది రోగులు వస్తారు. అందు వల్ల రక్త పరీక్షలు చేయను' అని దురుసుగా ప్రవర్తించిన ల్యాబ్ టెక్నీషియన్ తీరుపై రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన అక్కయ్యపాలెం నరసింహనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(డిస్పెన్సరీ) ఆసుపత్రిలో సోమవారం చోటుచేసుకుంది. ఓ బాధితులు మధుమేహం రక్త పరీక్ష చేయించుకోవడానికి ఆసుపత్రికి రాగా ఆయన ఈ విధంగా స్పందించారు. దీంతో వారు డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఫోన్ ఆయనకు ఇవ్వమని డీఎంహెచ్‌వో చెప్పగా ల్యాబ్ టెక్నీషియన్ మాట్లాడటానికి నిరాకరించారు. దీంతో డీఎంహెచ్‌వో బాధితులను రేసపువానిపాలెంలోని ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. సదరు ల్యాబ్‌టెక్నీషియన్‌ను డీఎంహెచ్‌వో తన కార్యాలయానికి పిలిపించి ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ పరిధి 41వ వార్డులో ఎప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో ఇబ్బంది పడుతున్నాం. – ప్రసాద్, జ్ఞానాపురం ✓: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. – ప్రకాష్, ఏపీఈపీడీసీఎల్ అధికారి.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 37వ వార్డు జబ్బర్ తోటలో అర్ధరాత్రి చేపల వేటకు వెళ్తున్న వారిని ఆకతాయలు అడ్డగించి వారి వద్ద నగదు దోచుకుంటున్నారు. – సురేష్, స్థానికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం – వరప్రసాద్, ఒకటో పట్టణ సీఐ.

అల్లిపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 33వ వార్డు పరిధి వెంకటేశ్వరమెట్ట ప్రాంతంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. – రాజేశ్వరి, అల్లిపురం ✓: పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలు శుభ్రం చేయిస్తాం. – చిన్నాజీ, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: రామా టాకీస్ థియేటర్‌కు వెళ్లే మార్గంలో వాహనాలు ఇష్టానుసారంగా నిలిపివేస్తున్నారు. – సూరిబాబు, స్థానికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రామారావు, ద్వారకా ట్రాఫిక్ ఎస్‌ఐ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ గెడ్డ వ్యర్థాలతో నిండింది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – కె.రామలక్ష్మి, స్థానికురాలు ✓: సిబ్బందిని పంపించి గెడ్డ శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

డ్రైనేజీ శుభ్రం చేశారు: జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 29వ వార్డు రామజోగిపేటలో కొన్ని నెలలుగా భూగర్భ డ్రైనేజీ లీకవుతుండటంతో దుర్వాసన వస్తోందని 'ఈనాడు'లో ఇటీవల వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి డ్రైనేజీని శుభ్రం చేయించారు.

కొత్త పింఛన్లు... తీరనున్న ఆశలు

సెప్టెంబరు నుంచి దరఖాస్తుల స్వీకరణ

మాధవధార, న్యూస్‌టుడే: ఆసరా లేని వారికి ఆర్థిక భరోసా కల్పించాలన్న సంకల్పంతో అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం అంగీకారం తెలపడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించగా మొదట వితంతువులు, వృద్ధులకు మంజూరు చేయనున్నారు. తద్వారా రెండేళ్ల నిరీక్షణకు తెరపడింది. కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం పైనా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 14,986 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6.02 కోట్లు అందజేస్తున్నారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరించడంతో మరింత మంది లబ్ధిపొందనున్నారు.

■ సెప్టెంబరులో దరఖాస్తుల స్వీకరణ.. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆ లోగానే పింఛన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే సెప్టెంబరు నుంచి దరఖాస్తు స్వీకరణ చేయాలని నిర్ణయించింది. మొదట వితంతువులు, వృద్ధులకు అవకాశం కల్పిస్తారు. అనంతరం దశల వారీగా దివ్యాంగులు, ఇతరులకు లబ్ధి చేకూర్చుతారు. నియోజకవర్గంలో పీజీఆర్‌ఎస్, ఇతర కార్యక్రమాల ద్వారా అన్ని కేటగిరిలకు సంబంధించి ఇప్పటి వరకు 2,500 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకొనే అవకాశం సైతం కల్పించడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

■ దరఖాస్తు చేసుకోవడానికి ఇవి తప్పనిసరి.. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్, కులం, ఆదాయం, బియ్యం కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. వృద్ధులకు వయసు నిర్ధారణ పత్రం, వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రం ఉండాలి. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడగానే స్వర్ణ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆరు అంచెల విధానాన్ని అనుసరించి అర్హత నిర్ధారించి పింఛను ఇస్తారు.

పలు రైళ్ల రీషెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: మద్రాస్ డివిజన్ పెదపరియా-నాయుడుపేట మధ్య ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్లను రీషెడ్యూల్ చేయనున్నట్లు దక్షిణ కోస్తా రైల్వే సీనియర్ డీసీఎం వై.బాలాజీ కిరణ్ తెలిపారు. ★ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-హావ్‌డా (12840) మెయిల్ సెప్టెంబరు 3, 10 తేదీల్లో గంట ఆలస్యంగా.. 5, 12 తేదీల్లో 2 గంటలు ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేశారు. ప్రయాణికులు గమనించి సహకరించాలని కోరారు. ★ అదనపు బోగీల ఏర్పాటు.. సెప్టెంబరు 1 నుంచి 30 వరకు భువనేశ్వర్-కేఎస్‌ఆర్ బెంగళూరు (18463), సెప్టెంబరు 2 నుంచి అక్టోబరు 1 వరకు కేఎస్‌ఆర్ బెంగళూరు-భువనేశ్వర్ (18464) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు థర్డ్ ఏసీ బోగీ అదనంగా జత చేయనున్నారు. ★ సెప్టెంబరు 5 నుంచి 26 వరకు భువనేశ్వర్-తిరుపతి (22879), సెప్టెంబరు 6 నుంచి 27 వరకు తిరుపతి-భువనేశ్వర్ (22880) రైళ్లకు థర్డ్ ఏసీ బోగీ అదనంగా జత చేయనున్నారు. భువనేశ్వర్-జగదల్‌పూర్ (18447/48) రైళ్లకు థర్డ్ ఏసీ, పూరి-గుణుపూర్ (18417/18) రైళ్లకు ఏసీ ఛైర్ కార్ బోగీ జత చేయనున్నారు.

పోర్టల్‌లో విశాఖ ఉక్కు వేలం ఆస్తుల వివరాలు

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3) న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు సంబంధించిన భూములు, ఇతర ఆస్తుల నగదీకరణ ప్రక్రియలో భాగంగా నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్(ఎన్‌ఎల్‌ఎంసీ) ఆధ్వర్యంలో ఈ-నివేదా ఆన్‌లైన్, ఈ-ప్రొక్యూర్‌మెంటు, ఈ-ఆక్షన్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. వీటి ద్వారా బిడ్డర్లు నమోదు చేసుకొని ఆన్‌లైన్ వేలంలో పాల్గొనవచ్చు.

మాట్లాడుతున్న పీసీబీ సభ్యుడు పంచకర్ల సందీప్, అధికారులు

కాలుష్య నియంత్రణపై రాజీ లేదు

మాధవధార, న్యూస్‌టుడే: నగరంలో కాలుష్య నియంత్రణపై రాజీపడేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న పలు పరిశ్రమలకు జరిమానాలు విధించామని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్ తెలిపారు. సోమవారం మాధవధారలో ఉన్న పీసీబీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రముఖమైన ఎనిమిది పరిశ్రమలకు రూ. 9,80,25,000 జరిమానాలు వేయాలని పీసీబీ బోర్డు నిర్ణయించడంతో ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వైజాగ్ కాలుష్యంపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పంచదార్లను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించామన్నారు. పీసీబీ అధికారులంటూ ఎవరైనా వసూళ్లకు పాల్పడితే, సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పీసీబీ జోనల్ ఇంజినీర్ శంకర్ నాయక్, ఈఈ ముకుందరావు పలువురు పీసీబీ అధికారులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దు

మాధవధార, న్యూస్‌టుడే: నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలని నార్త్ జోన్ జెడ్సీ బి.రాము వ్యాపారులకు సూచించారు. సోమవారం జీవీఎంసీ 50వ వార్డు మాధవధార, మురళీనగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి దుకాణాల్లో తనిఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నార్త్ జోన్‌లో టౌన్ ప్లానింగ్‌కు 4, రెవెన్యూ, యూసీడీకి ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న జెడ్సీ రాము

ఆహారం వడ్డిస్తున్న అభిమానులు

వృద్ధులకు అన్న సమారాధన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: సినీనటుడు మహేష్‌బాబు తనయుడు గౌతమ్‌కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ సిటీ వైడ్ కృష్ణ అండ్ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ డైమాండ్ పార్కు శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్న సమారాధన చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం అక్కయ్యపాలెం జగన్నాథపురంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రయంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మద్ది రాజశేఖర్‌రెడ్డి, కమల్‌కుమార్, మురళీకృష్ణ, రమేష్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట అప్పారావు, నగేష్, రమేష్, సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సత్కారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సీపీ శంఖబ్రత బాగ్చీ సత్కరించారు. కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో షేక్ మెహబూబా, పి.కామేశ్వరరావు, కె.సత్యనారాయణ, వి.కనకరాజు, డీఎస్ఎన్ రాజు, బి.అనురాధ, వి.సుబ్బారావు, పి.సన్యాసిరావు, లక్ష్మిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సీపీ సత్కరించారు.

★ విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలు వై.లక్ష్మి ఉద్యోగ విరమణ పొందారు. ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు కిరణ్మయి, ఆర్.మంజుల తదితరులు సత్కరించి ఆమె సేవలను కొనియాడారు.

★ డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో ప్రేమ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు దుర్గారాణి ఉద్యోగ విరమణ పొందారు. అధ్యాపకులు, అతిథులు నరసింహమూర్తి, మట్టపల్లి హనుమంతురావు తదితరులు ఆమెను సత్కరించారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులతో సీపీ శంఖబ్రత బాగ్చీ

పీఆర్‌సీ ఏర్పాటు చేయాల్సిందే

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వేతన సవరణ కమిటీ (పీఆర్‌సీ) ఏర్పాటుతో సహా పలు డిమాండ్ల సాధనకు సోమవారం ఏపీ ఐకాస అమరావతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు ఆందోళన చేపట్టి డీఆర్వో విశ్వేశ్వరనాయుడిని కలిసి కార్యాచరణ నోటీసు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ సిఫార్సులు అమల్లోకి వచ్చే వరకు మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న అయిదు డీఏలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతున్న ఏపీ ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుపై పలువురు చేస్తున్న వ్యాఖ్యలను వారు ఖండించారు. ఏపీ ఐకాస జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎస్ఏ త్రినాథరావు, పి.శ్యామ్‌ప్రసాద్, వీవీవీఆర్‌వీ సత్యనారాయణ, అప్పలరాజు, శ్రీనివాసరావు, శైలజ పాణిగ్రహి, బీవీరాణి, రవిశంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబరు 1 నుంచి 5 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం, మధ్యాహ్నం భోజన సమయంలో నిరసన తెలపడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు.

డీఆర్వో విశ్వేశ్వరనాయుడికి వినతిపత్రం అందజేస్తున్న ఏపీ ఐకాస అమరావతి జిల్లా నాయకుడు నాగేశ్వరరెడ్డి తదితరులు

వృక్షమిత్ర పురస్కారాలు పొందిన వారితో నిర్వాహకులు

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆచార్య బాలమోహన్ దాస్ అన్నారు. ద్వారకానగర్ గాయత్రి కళాశాలలో సోమవారం వృక్షమిత్ర కన్నా శ్రీనివాసరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృక్షమిత్ర పురస్కారాలు అందజేశారు. మొక్కలు నాటడం విద్యార్థులకు అలవాటుగా నేర్పించాలని సూచించారు. వివిధ విభాగాల్లో జె.రత్నం, మాణిక్యకుమారి, సూర్యారావు, చంద్రిక, హర్షిణి, ఆకాష్, స్వప్న, స్వరూప పురస్కారాలు పొందారు. భాజపా నాయకులు కన్నం గురుగోవింద్ సింగ్, తెదేపా నాయకులు కన్నం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జీవశాస్త్ర అధ్యాపకురాలికి వీడ్కోలు

జ్ఞానాపురం వద్ద సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఉద్యోగ విరమణ పొందిన జీవశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె.మాణిక్యకుమారికి అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాల ఆవరణలో సోమవారం ఆమెను సత్కరించారు. ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ మాట్లాడుతూ 36 సంవత్సరాల నుంచి అధ్యాపకురాలిగా బోధన, పరిశోధన, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక రంగాల్లో విశేష కృషి చేశారన్నారు.

– న్యూస్‌టుడే, జ్ఞానాపురం

ప్రభుత్వంపై ఇష్టానుసారం విమర్శలు చేయడమేంటి?

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలు సరికాదని ఏపీ డిప్యూటీ కలెక్టర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. డిమాండ్ల సాధనకు ఉద్యమాలు చేయడం తప్పు కాదని.. అదే సందర్భంలో ప్రభుత్వంపై ఇష్టానుసారం విమర్శలు చేయడం తగదని తెలిపారు.

రాధాకుమారి సేవలు మరువలేనివి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: స్థానిక 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న జయంతి రాధాకుమారి సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీతమ్మధార మండలం ఎంఈవో బాలమణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జయంతి రాధాకుమారి, వేంకట వరహాలు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఆక్రమణకు యత్నిస్తున్నారని ఫిర్యాదు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: టెండర్లు పిలిచి గుత్తేదారులతో ఒప్పందమైనా పనులు ప్రారంభించడం లేదని మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఐదు పనులు కావాలనే అధికారులు చేపట్టకుండా నిలిపివేశారని ఆక్షేపించారు. జీవీఎంసీ స్థలాల ఆక్రమణకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అందులో పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి చెందారు. టూటౌన్ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు జులై 2న గంగరాజు (80) గొల్లలపాలెం కూడలి దాటుతుండగా కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడటంతో స్థానికులు కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. అతన్ని తెలిసిన వారు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

చోరీలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నెల రోజులుగా మహారాణిపేట, ఒకటో పట్టణ, రెండో పట్టణ పోలీసు స్టేషన్ల పరిధిలో ఆలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని పట్టుకున్నారు. వారిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు. వారు కాజేసిన నగదు, ఆభరణాలు రికవరీ చేయడంలో భాగంగా విచారిస్తున్నారు.

క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: ఇంటర్ సర్వీస్ 74వ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి. ఈస్టర్న్ నేవల్ కమాండుకు చెందిన ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో కమాండు చీఫ్ స్టాఫ్ అధికారి రియర్‌అడ్మిరల్ గోకుల్‌కృష్ణ దత్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐఎన్ఎస్ వీరబాహు సారథ్యంలో నగరంలో రెండు ప్రీమియర్ క్రికెట్ మైదానాల్లో పోటీలు కొనసాగుతాయన్నారు. తొలి దశలో సెప్టెంబరు 1 నుంచి 16 వరకు గీతం క్రికెట్ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు, రెండో దశలో సెప్టెంబరు 19 నుంచి 25 వరకు వన్‌డే మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

'సర్'లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నోటీసుల జారీ, హియరింగ్ నిర్వహణ, క్లెయిమ్‌ల పెండింగ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పురోగతి తక్కువగా ఉన్న ఏఈఆర్‌వోలతో మాట్లాడి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నోటీసులు జారీ చేసిన వారితో హియరింగ్ నిర్వహించాలని.. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు బాధ్యత తీసుకుని నాయకత్వం వహించాలన్నారు. కొత్త ఓటరు నమోదు కోసం వచ్చే ఫారం-6 దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫారం-7 దరఖాస్తుల తాజా స్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్ పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

మారికవలసలోనే గురుకుల పాఠశాలను కొనసాగించాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మారికవలస గురుకుల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ సోమవారం రాత్రి ఆరా తీశారు. సీపీఎం నాయకుడు గంగారావుతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్‌కు వచ్చారు. తల్లిదండ్రులు మాత్రమే తన వద్దకు రావాలని కలెక్టర్ స్పష్టం చేయడంతో వారు ఛాంబర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కొక్కరితో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకున్నారు. మారికవలసలోనే గురుకుల పాఠశాలను కొనసాగించాలని వారు కోరారు. వ్యక్తిగతంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న ఆయన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో వెనుదిరిగారు.

జీతాల కోసం ఆసుపత్రి సిబ్బంది నిరసన

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వే న్యూకాలనీలోని ఓ హాస్పిటల్ వద్ద సోమవారం ఆసుపత్రి సిబ్బంది జీతాల కోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న 36 మంది సిబ్బందికి గత ఆరు నెలలుగా యాజమాన్యం జీతాలు చెల్లించడం లేదని ఆరోపించారు. డీఎంహెచ్‌వో, లేబర్ అధికారులు స్పందించి యాజమాన్యం సిబ్బందికి జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ధనలక్ష్మి, భాను ప్రసాద్, ఏఐటీయూసీ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించొద్దు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించొద్దని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి పట్టణ ప్రణాళికాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాన్ మేరకు నిర్మాణం జరిగేలా చూడాలని, అదనపు అంతస్తులు, సెట్ బ్యాక్‌లు విడిచిపెట్టకుండా పనులు చేపడితే దాడులు చేయాలన్నారు. ముందుగా నోటీసులు జారీ చేసి ఆ తర్వాత అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు తొలగించాలని స్పష్టం చేశారు. గడువు లోగా యజమానులకు టీడీఆర్‌లు అందజేయాలన్నారు. నడక మార్గాలపై ఆక్రమణల తొలగింపు, రహదారి విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు



మాట్లాడుతున్న ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు, చిత్రంలో కమిషనర్ కేతన్‌గార్గ్

నేత్రదానంపై అపోహలు వీడాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: నేత్రదానంపై ఉన్న అపోహలను వీడి అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు రావాలని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆప్తమాలజిస్ట్ డాక్టర్ వైదేహి అన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వి.మీనాక్షి ఆధ్వర్యంలో సోమవారం రామాటాకీస్ దరి నేత్ర వైద్యశాలలో రోగులు, వారి బంధువులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఈహెచ్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

రోగుల బంధువులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

51 మందికి త్రిచక్ర వాహనాల అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల స్వతంత్ర జీవనానికి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని విశాఖ దక్షిణం, ఉత్తరం ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో సోమవారం 51 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి, డీఆర్వో ఎం.విశ్వేశ్వరనాయుడు, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఏడీ కవిత పాల్గొన్నారు.

దివ్యాంగులకు వాహన తాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్‌రాజు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలో అక్కయ్యపాలెం సెక్షన్ పరిధిలో 11 కేవీ శాంతినగర్ ఫీడరు మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు జోన్-1 డీఈఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. సంజీవయ్య కాలనీ, శాంతినగర్, కైలాసపురం, లక్ష్మీనారాయణపురం, ఎంఈఎస్ గేటు, లెప్రసీ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని పేర్కొన్నారు.

సర్వే భూములపై రైతుల హక్కులు కాపాడాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆంగ్లేయుల కాలం నుంచి కొనసాగుతున్న భూముల సర్వే, సెంటిల్‌మెంటు రికార్డుల ఆధారంగా రైతుల హక్కులను పరిరక్షించాలని పంచ గ్రామాల రైతుల ఫోరం ప్రతినిధులు కోరారు. సోమవారం ఫోరం ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పూర్వపు రికార్డులను పరిగణలోనికి తీసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. సమావేశంలో రైతులు జి.శరత్, సాలపు రమణ, జి.దేముడు, జె.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ వద్ద సోమవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. ఆ తర్వాత అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు.

నిరసన తెలుపుతున్న రజక ఎస్సీ సాధన కమిటీ సభ్యులు

★ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏపీ రజక ఎస్సీ సాధన కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఏపీ రజక కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ, సాధన కమిటీ నాయకులు కోడూరు సత్యనారాయణ, సీహెచ్ స్వరూప్, బి.సురేష్, పి.శ్రీను, వై.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ★ జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైకాపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మీడియాతో మాట్లాడుతూ జీవీఎంసీలో కమిషనర్ కనుసన్నల్లో అవినీతి జరుగుతోందని.. టీడీఆర్‌లకు లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తాగునీరు సక్రమంగా ఇవ్వడం లేదని, కేజీహెచ్‌లో వసతులు లోపించాయని, మందులు అందుబాటులో లేవని పేర్కొన్నారు. పోర్టు కాలుష్యం తీవ్రత పెరిగిందని.. కప్పరాడ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు. వైకాపా నాయకులు పేడాడ రమణకుమారి, ద్రోణంరాజు శ్రీవత్సవ, సతీష్‌వర్మ, మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ★ రైల్వేస్టేషన్ పరిసరాల్లో తొలగించిన తోపుడుబండ్లను యథాస్థానంలో మళ్లీ ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీ మహాదుర్గ తోపుడు బండ్ల వర్తక సంఘ సభ్యులు కోరారు. ★ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకోవాలని సంఘ నాయకులు సురేష్, వీరబ్రహ్మం, మోహన్ తదితరులు కోరారు.

IN THE COURT OF THE HONOURABLE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GAJUWAKA

O.S. 45/2024

Between:
Canara Bank, Gajuwaka Branch, Visakhapatnam rep. by its Manager ......Plaintiff
And:
M/s. Optinent Global Services and Two others .....Defendants

To,
1) M/s. Optinent Global Services, LLP, rep, by its Partners, registered office at Flat No.101, Door No. 45-56-2, Sri Towers, Narasimhanagar, Visakhapatnam-530016.
2) Sri Polumahanti Bala Raja Sekhar Patnaik, S/o. Polumahanti Viswanadha Rao, D.No. 36-13-4, Kotha Reddy Kancharapalem, Opp. Nookalamma Temple, Kancharapalem, Visakhapatnam -530008.

NOTICE

Take notice that the above-named Plaintiff instituted the above suit against you under Order VII Rule(1) read with Section 26 of the Civil Procedure Code for a suit claim. You are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **22-09-2026** at **10.30 AM.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence, based on the material available in the Court.

G V S PURUSHOTHAMA RAO, ADVOCATE.
Flat No. 203, Ganni Residency, Abidnagar, Visakhapatnam-16.

CAUTION NOTICE

The general public are hereby informed that my clients 1) Mrs. N.Venkata Padmaja W/o. Sri N. Ranganath, 2) Ms. N. Sri Sai Anisha D/o. Sri N. Ranganath and 3) Ms. N. Ishwarya Gayathri D/o. Sri N. Ranganath all are R/o. Door No.45-38-14, Jagannadhapuram, Dondaparthy Village, Visakhapatnam District 531055, have interest and right in the property ie. the house Door No.45-38-14, Municipal Assessment No.56141, Nala Assessment No.53219 (Municipal Ward No.32) over land admeasuring 360 Sq.Yds., or 301.008 Sq. Mts, with a plinth area of 900 Sft (Ground Floor) and 900 Sft. (First Floor) including electricity connection situated at Akkayyapalem Road, part of RS No.197, Dondaparthy Village, Dwarakanagar, Visakhapatnam Municipality area, Visakhapatnam District, which is described in the below Schedule Property.
Mr. N. Ranganath, who is the husband of my client No.1 and the father of my client Nos.2 & 3. Mrs. N. Rajyalaxmi and Mrs. N. Vasundhara are trying to transfer the schedule property in favour of some third parties without knowledge and consent of my clients Therefore, the general public are cautioned not to enter any sort of deal in respect of the schedule property. In spite of this notice, anyone enters any conveyancing such as sale, mortgage, lease, etc., such deal shall be deemed to be void and invalid. For detailed information regarding the schedule property, the below signed person may be contacted **within 7 days** from the date of publication of this notice.

SCHEDULE PROPERTY

All that the house Door No. 45-38-14, Municipal Assessment No.56141, Nala Assessment No.53219 (Municipal Ward No.32) over land admeasuring 360 Sq. Yds, or 301.008 Sq. Mts., with a plinth area of 900 Sft. (Ground Floor) and 900 Sft. (First Floor) Including electricity connection situated at Akkayyapalem Road, part of RS No.197, Dondaparthy Village, Dwarakanagar, Visakhapatnam Municipality area, Visakapatnam District and bounded follows: **East:** House of Eshawar Rao, **South:** Mound, **West:** House of Kondra Pothuraju, **North:** Road

Sd- **S. Malleswara Rao**, Advocate, #Flat No.G6, H.No. 13-14-33/6, Gruhalaxmi Towers, P&T Colony, Dilsukhnagar 500 060.
Mobile No. 9848087247

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదుల వెల్లువ

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వినతులు వెల్లువెత్తాయి. వివిధ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ నివాసిత సంఘాలు, అఖిల పక్షాలు అధికారులకు విన్నవించుకున్నారు. 70వవార్డులో ఎగ్గదగ్గరలోని, ఎవీఎన్ గరికలనీల్లో అనధికారిక సర్వే వల్ల తమ స్థలాలకు నష్టం కలుగుతోందని న్యాయం చేయాలని నివాసితులు జేసీ శేషాద్రిని కోరారు. గాజువాకలో కాలుష్యం, వీధి కుక్కల బెడదపై అఖిలపక్ష నాయకులు ఎం.రాంబాబు, శ్రీనివాసరావు, రమణ తదితరులు ఫిర్యాదు చేశారు. ఉక్కు నిర్వాసిత కాలనీల్లో తాగునీటి కష్టాలపై నివాసిత సంఘం సభ్యులు అధికారులకు విన్నవించుకున్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమైన శీల సింహాచలం(34) కుటుంబానికి విశాఖ కారుణ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆర్థిక సాయం అందించారు. సోమవారం రామచంద్రనగర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరకులు, రూ.5వేలనగదు అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు మల్లెపూల నిర్మలాకుమారి, సభ్యులు రమేష్‌బాబు, వీరబాబు, నీలకంఠం, రాజులు తదితరులు ఉన్నారు.

నగదు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

8 నెలలు.. రూ.42 కోట్ల రుణాలు..!

▲ మహిళా ఆర్థిక వికాసం అదరహో.. ▲ స్వయం ఉపాధికి బ్యాంకుల బాసట..

గాజువాక, న్యూస్‌టుడే

ఇంతవరకూ డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలన్నీ ఒక లెక్కా పక్కా లేకుండా కాగితాలపై గందరగోళంగా ఉండేవి. ఇప్పుడు ప్రభుత్వం తాజాగా 'మన డబ్బులు.. మన లెక్కలు..(ఎండీఎంఎల్)' యాప్‌ను అందుబాటులోకి తెచ్చాక పారదర్శకత కనిపిస్తోంది. రుణాల సద్వినియోగం, ఆర్థిక లావాదేవీలపై జీవీఎంసీ యూసీడీ విభాగం అధికారులు ప్రత్యేక అవగాహన కలిగిస్తున్నారు.

అవగాహన ర్యాలీలో యూసీడీ సిబ్బంది

▼ **చేతి లెక్కలకు చెల్లు..:** మహిళల బ్యాంకు రుణాల వివరాలు, సభ్యుల పొదుపు, స్వయం ఉపాధి రంగంలో లాభాలు, టర్నోవర్, అప్పుల వంటి వ్యవహారాలన్నీ చేతి లెక్కలపైనే నడిచేవి. ఇప్పుడు డిజిటల్ నమోదు, ఆన్‌లైన్ ప్రక్రియకు ప్రాధాన్యమిస్తూ ఎండీఎంఎల్‌ను తెర ముందుకు తెచ్చారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి సభ్యులందరికీ లెక్కలన్నవి తెలుస్తున్నాయి. దీంట్లో తేడాలొస్తే ఫిర్యాదు చేయడానికి వెసులుబాటు కలుగుతుంది.

▼ **సులువుగా తెలుసుకో..:** ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మెప్మా ఆధ్వర్యంలో యూసీడీ ద్వారా ఎస్‌హెచ్‌జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) మహిళలకు ఈ యాప్‌ను చేరువలోకి తెచ్చారు. 'నా సంఘంలో ఎంత డబ్బు ఉంది..?, ఎంత పొదుపు చేశాను, ఎంత రుణం ఉంది, ఎన్ని వాయిదాలు చెల్లించాం, ఎంత బాకీ ఉంది..' అన్న వివరాలను సభ్యులు స్వయంగా తెలుసుకోగలుగుతున్నారు.

ఇదీ సంగతి..

- ★ గాజువాక జోన్‌లో మొత్తం వార్డులు :15
- ★ ఎస్‌హెచ్‌జీలు : 6879
- ★ మొత్తం మహిళా సభ్యులు : 66,021 మంది
- ★ ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు బ్యాంక్ లింకేజీ కింద రుణాలు పొందిన గ్రూపులు : 548
- ★ రుణాలు మొత్తం : రూ. 42కోట్లు

▼ గాజువాక జోన్‌లో 6879 ఎస్‌హెచ్‌జీలకుగానూ 66021 మంది సభ్యులున్నారు. గత జనవరి నుంచి ఇప్పటికి బ్యాంకు లింకేజీ కింద స్వయం ఉపాధి, ఇతర అవసరాలకు సుమారు రూ.42కోట్ల రుణాలు తీసుకున్నారు. కేవలం 8 నెలల్లో 548 గ్రూపులకు (సుమారు 5వేలమంది సభ్యులకు) ఈ రుణాలు దక్కడం విశేషం. నెలవారీ సమావేశాలు, పొదుపు ఖాతాలు, ఆర్థిక వ్యవహారాలన్నీ కాగితాల మీద కాకుండా ఈ యాప్‌లో పొందు పరుస్తున్నారు. నమోదు చేసిన వివరాలను పరిశీలించడానికి, ఆడిట్‌కు ఈ విధానం ఉపయోగపడుతోంది. దీనిపై సభ్యులకు తగిన అవగాహన కలిగించడంతో యూసీడీ ఏపీడీ, డీఆర్‌పీ, ఆర్‌పీ, సీఓలు ముందు నిలిచారు. ఈ విధానానికి డ్వాక్రా సభ్యులంతా అలవాటు పడ్డారని, ఇది గొప్ప మార్పునకు సంకేతమని యూసీడీ ఏపీడీ సునీల్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

▼ **రుణాలు సద్వినియోగం:**

'మన డబ్బులు.. మన లెక్కలు.. (ఎండీఎంఎల్)' యాప్ అందుబాటులోకి వచ్చాక డ్వాక్రా గ్రూపు సభ్యుల్లో ఎంతోమార్పు వచ్చింది. ప్రతి లెక్కా పక్కాగా డిజిటల్‌లో నమోదు చూపుతూ ఎక్కడా నిధుల దుర్వినియోగం, దిద్దుబాటు చర్యలకు తావు లేకుండా చూసుకుంటున్నారు. రుణాల సద్వినియోగంలోనూ ముందు వరుసలో ఉన్నారు. గతంలో ఫిర్యాదులు, చర్చలు, విచారణ తదితరాల కారణాలతో జాప్యం జరిగేది. ఇప్పుడా ఇబ్బందుల్లేవు.

–డి.ధనుంజయరావు, యూసీడీ, డీఆర్‌పీ

రహదారి విస్తరణకు శంకుస్థాపన

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం-భగత్‌సింగ్‌నగర్ వరకు 60 అడుగుల రహదారి విస్తరణ పనులకు సోమవారం స్థానిక రైల్వేఅండర్‌పాస్ సమీపంలోని వార్డు తెదేపా నాయకులు శంకుస్థాపన చేశారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదేశాల మేరకు సుమారు రూ.4 కోట్లు జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న ఈ పనులతో రహదారి విస్తరణతోపాటు మౌలిక వసతులు మెరుగు పడనున్నాయి. పనుల విభాగం అధికారులు మాధవరావు, గాయత్రి, మాజీ కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, వార్డు తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్, రాష్ట్ర కళింగ సంక్షేమ డైరెక్టర్ పెప్పీ రమణ, వార్డు నాయకులు దాడి సురేశ్, ఐయితంశెట్టి గోపి, గవ్వ భాస్కర్, గుత్తేదారుడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపాలెంలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వార్డు తెదేపా నాయకులు

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు లక్ష్మీనగర్‌లోని ఫైరింగ్‌వాల్ సమీపంలోని సుమారు రూ.49.45లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సోమవారం వార్డు తెదేపా అధ్యక్షుడు శరగడం అరుణ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. డీఈ వెంకటలక్ష్మీ, తెదేపా నాయకులు ఎలమంచిలి ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురూజీ, మాణిక్యం, శ్రీను పట్నాయక్, జ్యోతి, వెంకటలక్ష్మీ, సత్యవేణి, మణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణరెడ్డి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 74వవార్డు సిద్ధేశ్వరం గ్రామాభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గొందేశి లక్ష్మణరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో విజయోత్సవం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

S.A.383/2026

Between

Sri. CHERUKUWADA NAGA RANGA SAI HARISH, rep., by his GPA Holder Palanati Naga Vara Prasad ...**Applicant**

And

1. TATA CAPITAL HOUSING FINANCE LIMITED, Visakhapatnam & others ...**Respondents**

Def.Nos	Defendant Name
3.	**M/S TRIVENI ENTERPRISES,** rep. by Kolaparthi Janaki Rao, D.No.9- 1-107, Ward No.64, Opposite to Rythu Market, Gajuwaka, Andhra Pradesh-530 026.
4.	**4. KOLAPARTHI JANAKI RAO,** S/o Kolaparthi Prakash Rao, aged about 44 years, R/o. D.No.9-7-309, Sai Ram Nagar, New Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh, also at D.No.8-2-34, Old Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh.
5.	**5. Smt. KOLAPARTHI VARALAKSMI,** D/o Padala Appa Rao, aged about 40 years, R/o. D.No.9-7-309, Sai Ram Nagar, New Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh, also at D.No.8-2-34, Old Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

WHEREAS, S.A No.383/2026 was listed before Hon'ble Presiding Officer/Registrar on: 10.09.2026.

An application under section Section 17[4A] OF THE SECURITISATION AND RECONSTRUCTION OF FINANCIAL ASSETS AND ENFORCEMENT OF SECURITY INTEREST ACT 2002 (SA) filed against you has been filed before this Tribunal. Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, If any, in your defence in the paper book form in two completed sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before This Tribunal on 10.09.2026 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the S.A to the counsel for the Applicant.

THE RESPONDENTS SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON 10.09.2026

Given under my hand and the seal of this Tribunal on this date: 31.08.2026.

BY THE ORDER TRIBUNAL

SIGNATURE OF THE OFFICER / AUTHORISED PERSON

● **పోర్టల్‌లో విశాఖ ఉక్కు వేలం ఆస్తుల వివరాలు**

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు సంబంధించిన భూములు, ఇతర ఆస్తుల నగదీకరణ ప్రక్రియలో భాగంగా నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్(ఎన్ఎల్ఎంసీ) ఆధ్వర్యంలో ఈ-నివిదా ఆన్‌లైన్, ఈ-ప్రొక్యూర్‌మెంటు, ఈ-ఆక్షన్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. వీటి ద్వారా బిడ్డర్లు నమోదు చేసుకొని ఆన్‌లైన్ వేలాల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి గల బిడ్డర్లకు ప్రతి సోమవారం, గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

● **గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం**

పెదగంట్యాడ: యారాడ తీరంలో ఈతకని వెళ్లి గల్లంతైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన అవిరల్ సింగ్ (23) మృతదేహం సోమవారం లభ్యమైంది. ఆదివారం కుటుంబ సభ్యులతో బీచ్‌కు వచ్చి సముద్రంలో స్నానం చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్న సమయంతో మృతదేహం తేలుతూ కనిపించడంతో గజ ఈతగాళ్ల సాయంతో ఒడ్డుకు తీసుకువచ్చారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. న్యూపోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● **సినీగాయకుడు మల్లికార్జునకు మాతృ వియోగం**

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీగాయకుడు బి.మల్లికార్జున కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. గోపాలపట్నం పెట్రోల్‌బంకు కూడలి సమీపంలో నివాసం ఉంటున్న ఆయన తల్లి ఝాన్సీ(75) సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలియడంతో మల్లికార్జునరావుతోపాటు భార్య గోపిక పూర్ణిమ నగరానికి చేరుకున్నారు. ఆమె మృతి పట్ల కుటుంబసభ్యులు, బంధువులు, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

● **వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం**

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: బీసీరోడ్డు సూర్యచంద్ర ఎన్‌క్లేవ్‌లో వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు, మహాగణపతి మూలమంత్ర హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● **ప్రభుత్వ స్థలాన్ని పేదలకు కేటాయించాలి**

యారాడ (మల్కాపురం) న్యూస్‌టుడే: యారాడ శివారు సర్వేనెం.1లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గ్రామంలో పేదలైన ఇళ్లు లేని వారికి కేటాయించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ఫోర్ రోడ్స్ కమ్యూనిటీ సభ్యులు సోమవారం గాజువాక తహసీల్దారుకి వినతి పత్రం అందించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో ఈ భూమిని గ్రామానికే చెందేలా చూడాలని కోరారు.

● **విశ్రాంత డైరెక్టర్‌కు అభినందనలు**

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు డైరెక్టర్(ప్రాజెక్టు)గా పనిచేసి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన ఎ.కె.బాగ్చీని ఇంటక్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కర్మాగారానికి అందించిన సేవలను కొనియాడారు. ఇంటక్ జాతీయ నాయకులు ఎం.రాజశేఖర్, ఇంటక్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● **ఇంటింటికి తెదేపా**

అగనంపూడి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి గల్లవానిపాలెంలో సోమవారం స్థానిక మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు కరణం జగదీష్, నాయకులు పి. నాగేశ్వరరావు, రామరాజు, ఎం. వెంకటరావు పాల్గొన్నారు.

● **ఆర్థిక సాయం అందజేత**

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు నరసింహానగర్‌కు చెందిన ఓ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. వారి కష్టాన్ని తెలుసుకొని ఆ కుటుంబంలోని యువతి వివాహానికి గోపాలపట్నం కళా సేవా పీఠం ఆధ్వర్యంలో సోమవారం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. గతంలో కూడా ఆమె విద్యకు సాయం అందించామని చెప్పారు. సంఘ సభ్యులు ఎన్.సోములు, చందు సుబ్బారావు, రామదాసు, బంగార్రాజు, చలపతిరావు, రామారావు, వెంకట్, చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం

విజేతలను అభినందిస్తున్న మైక్‌టైసన్ క్లబ్ ప్రతినిధులు తదితరులు

సింధియా(గుల్లలపాలెం), న్యూస్‌టుడే: అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన నలుగురు క్రీడాకారులు బాక్సింగ్‌లో నాలుగు పతకాలను కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక గుల్లలపాలెం క్రీడా మైదానంలో మైక్‌టైసన్ బాక్సింగ్ క్లబ్ ప్రతినిధులు వారిని సత్కరించి అభినందించారు. అండర్17 విభాగంలో వి.అలేఖ్య, సుశాంత్, మహేశ్వరరెడ్డి బంగారు పతకాలు సాధించగా ఎన్.సురేంద్ర కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. క్లబ్ ప్రతినిధులు రమేష్, అలీ, కోచ్‌లు ప్రభుతద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ ప్రయోజనాల పత్రాలను అందజేస్తున్న ఉక్కు సీఎండీ ప్రభాకర్, డైరెక్టర్లు

88 మంది ఉక్కు కార్మికుల ఉద్యోగ విరమణ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కునగరం క్లబ్ ఎంపీ హాల్‌లో సోమవారం జరిగిన ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో ఉక్కు సీఎండీ ఎంఎన్‌వీఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్‌లు 33మంది, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 55మంది ఉద్యోగ విరమణ చేశారు. పలువురు డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు ర్యాంకుల అందజేత

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం జవహర్ నగర్‌లోని స్వామి వివేకానంద స్కూల్‌లో సోమవారం 13 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో క్యాడెట్లకు ర్యాంకులను అందజేశారు. బెటాలియన్ ఏవో లెఫ్టినెంట్ కల్నల్ స్వర్ణిమ్ ప్రభాత్ పాల్గొన్నారు. ఆగస్టు 15న జరిగిన పరేడ్‌లో ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు ర్యాంకులను అందజేశారు.

ఉత్తమ క్యాడెట్లతో ఏవో స్వర్ణిమ్ ప్రభాత్

త్రివిధ దళాల క్రికెట్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: ఇంటర్ సర్వీస్ 74వ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి. ఈస్టర్న్ నేవల్ కమాండుకు చెందిన ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో కమాండు చీఫ్ స్టాఫ్ అధికారి రియర్‌అడ్మిరల్ గోకుల్‌కృష్ణ దత్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐఎన్ఎస్ వీరబాహు సారథ్యంలో నగరంలో రెండు ప్రీమియర్ క్రికెట్ మైదానాల్లో పోటీలు కొనసాగుతాయన్నారు. తొలి దశలో సెప్టెంబరు 1 నుంచి 16 వరకు గీతం క్రికెట్ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు, రెండో దశలో సెప్టెంబరు 19 నుంచి 25 వరకు వన్‌డే మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుకు చెందిన జట్లు ఇప్పటికే విశాఖ చేరుకున్నట్లు పేర్కొన్నారు. క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తితో త్రివిధ దళాల జట్లు స్నేహపూర్వకంగా ఆడనున్నాయని వివరించారు.

ప్రారంభోత్సవంలో ఈఎన్‌సీ సీఎస్‌వో రియర్ అడ్మిరల్ గోకుల్‌కృష్ణ దత్తా

దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రాధాన్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో స్వావలంబనగా జీవించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. సోమవారం గోపాల పట్నంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు ఎమ్మెల్యే ఉచిత మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రమణమ్మ, జయభారతి, జానకి అనురాధ, రాంబాబు, సాయి తేజేశ్, చక్రవర్తి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ద్విచక్రవాహనాల తాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

LIC 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు LIC

ప్రియమైన పాలసీదారులకు, శ్రేయోభిలాషులకు, ఏజెంట్ మిత్రులకు, ఆఫీసు సిబ్బందికి మరియు బంధుమిత్రులకు

భీమా వార్షికోత్సవ శుభాకాంక్షలు.

GANDI APPARAO B.Com., B.Ed

Chif Life Insurance Advisor,

Member, Chairmen's Club for Agents,

Qualifier: MDRT (USA), LIC Building, Visakhapatnam

Cont: 9346305383, 9666834595

LIC 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు LIC

ప్రియమైన పాలసీదారులకు, శ్రేయోభిలాషులకు, ఏజెంట్ మిత్రులకు, ఆఫీసు సిబ్బందికి మరియు బంధుమిత్రులకు

భీమా వార్షికోత్సవ శుభాకాంక్షలు.

Smt. M. MAHALAKSHMI

First Women Platinum Bridge in the History of Vizag Division & CLIA Chief Life Insurance Advisor,

LIC Building, Visakhapatnam.

Cont: 9392865739

పాలసీదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

70వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

ఎల్.ఐ.సి. ప్రీమియం పాయింట్ & పాలసీ హోల్డర్స్ సర్వీస్ సెంటర్

దీప్తి బుక్ స్టోర్ ఎదురుగా, కణితి రోడ్, చినగంట్యాడ జంక్షన్, గాజువాక, విశాఖపట్నం - 26

మీ LIC పాలసీ రెన్యువల్ ప్రీమియంను ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా చెల్లించి వెంటనే రసీదు పొందవచ్చు. అన్ని రకాల మీ LIC పాలసీ సేవలకు సంప్రదించగలరు.

V. సూర్యభాస్కరరావు

చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్

సెల్: 9246625166, ఆఫీస్: 8096983738

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకురుతుందని వైద్యులు దేముడుబాబు అన్నారు. ఎన్ఏడీకూడలిలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రాంగణంలో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో సహ యోగా టీచర్ శిక్షణ ప్రారంభించారు. హరిద్వార్ పతంజలి యోగా పీఠం సెంట్రల్ కోఆర్డినేటర్ స్వామి రిత్ దేవ్ పర్యవేక్షణలో ఈనెల 23వ తేదీ వరకు ఉదయం 5 నుంచి 6గంటల వరకు యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నారు.

శిక్షణలో పాల్గొన్న సహ యోగా టీచర్లు

ట్రాన్స్‌ఫార్మర్ కాలి విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం రాంనగర్‌లో సోమవారం సాయంత్రం కాకుల గుంపు ఎగరడం వల్ల షార్ట్‌సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఆ ప్రాంతంలో నాలుగు ఇళ్లకు చెందిన విద్యుత్తు సర్వీసు వైర్లు తెగి పడ్డాయి. ఓ ఇంట్లో ఏసీ పూర్తిగా దగ్ధమైంది. సంఘటనపై సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధితులు విమర్శించారు.

జన సైనికుల వితరణ

గాజువాక, న్యూస్‌టుడే: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని జనసైనికులు, మెగా ఫ్యాన్స్ యూత్ సభ్యులు గాజువాకలో పలుచోట్ల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 66వవార్డు జనసేన అధ్యక్షుడు పాలరౌతు వెంకటరమణ ఆధ్వర్యంలో పండ్లు, చిన్నారులకు డిజిటల్ బోర్డులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డీసీసీబీ ఛైర్మన్, గాజువాక జనసేన ఇన్‌ఛార్జి కోన తాతారావు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ మహ్మద్ రఫీ, ప్రతినిధులు బొంతు కనకరాజు, రవీంద్రబాబు, అరవింద్, మూర్తి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు దుర్మరణం

గాజువాక, న్యూస్‌టుడే: మనవరాలు ఇంటికి పండగకి అని వచ్చి రహదరి ప్రమాదంలో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందిన ఘటన గాజువాకలో చోటుచేసుకుంది. ఎస్ఐ శాంతారామ్ తెలిపిన వివరాలు ప్రకారం. రావికమతం ప్రాంతానికి చెందిన కంచిపాటి బంగారమ్మ (58) బీసీరోడ్డు భానోజీతోటలో ఉంటున్న తన మనవరాలు ఇరోతి హేమ ఇంటికి గ్రామదేవత పండగ నిమిత్తం ఆదివారం వచ్చారు. రాత్రి పండగ చేసుకొని సోమవారం ఉదయం హేమ తన ద్విచక్రవాహనంపై కుమారుడు దక్షిత శ్రీ, బంగారమ్మను కూర్చోబెట్టుకుని వెళ్తుండగా చినగంట్యాడ వద్ద వెనుక నుంచి వచ్చిన ఆయిల్ ట్యాంకర్ లారీ బలంగా ఢీ కొనడంతో వీరు ముగ్గురు తూలి కింద పడ్డారు. వెనుక ఉన్న బంగారమ్మపై నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. హేమ, దక్షితశ్రీలకు ఏమీ కాలేదు. కళ్ల ముందే అమ్మమ్మ మరణించడంతో హేమ కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. గాజువాక ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉక్కు సీఎండీకి అదనపు బాధ్యతలు

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3) న్యూస్‌టుడే: ఉక్కు సీఎండీ ఎంఎన్‌వీఎస్ ప్రభాకర్‌కి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉక్కు మంత్రిత్వ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈస్టర్న్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ (ఈఐఎల్), బిస్రా స్టోన్ లైమ్ కంపెనీ లిమిటెడ్ (బీఎస్ఎల్‌సీ) కంపెనీలకు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఈ పదవిలో ఏడాది పాటు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగనున్నారు.

ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

అగనంపూడి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి జాబిలీహిల్స్ కాలనీలో ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని కాలనీ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక విజయవిహార్ అపార్ట్‌మెంట్‌లో గోడపత్రికలను ఆవిష్కరించారు. కాలనీ సంఘం ప్రతినిధులు కుమార్ రత్నం, సూర్యనారాయణ, విజయ్, విశ్వనాథం, పాల్గొన్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం

గాజువాక, న్యూస్‌టుడే: చినగంట్యాడలోని ఓ స్పా సెంటర్‌లో వ్యభిచారం జరుగుతుందని ఫిర్యాదులు రావడంతో గాజువాక పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం రాత్రి సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో మైమి ఆయుర్వేదిక్, థాయ్ స్పా కేంద్రంపై సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీ చేయగా వివిధ గదుల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 9మంది మహిళలు, విటులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులు రింకు, రాయ్, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యంలను అరెస్టు చేశారు.

విచారణాధికారి మార్పు

ఈనాడు, విశాఖపట్నం: 2019లో గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ జరిపిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా నాటి సబ్‌రిజిస్ట్రార్‌గా ఉన్న ఉపేంద్ర, మరో ఏడుగురిపై ఉమ్మడి క్రమశిక్షణా చర్యలకు ఆదేశించింది. ఇందుకోసం విచారణాధికారిగా నియమించిన డీఐజీ బాలకృష్ణకు ఐఏఎస్‌గా పదోన్నతి లభించింది. దీంతో ఆయన స్థానంలో విజయనగరం డీఐజీకు విచారణాధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

బీజేవైఎం ఇన్‌ఛార్జి నియామకం

పాతకర్నవానిపాలెం (గాజువాక), న్యూస్‌టుడే: భారతీయ జనతా యువజన మోర్చా (బీజేవైఎం) గాజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా జాగరపు శ్రీను నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు మూర్తి, గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావులు సోమవారం నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు. గాజువాక పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశంలో వీరు మాట్లాడుతూ యువతను ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని కాంక్షించారు. పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని శ్రీను హామీ ఇచ్చారు.

అఖండ విజయం

సిద్దేశ్వరం గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో సిద్దేశ్వరం గ్రామ అధ్యక్ష ఎన్నికలలో పోటీచేసిన నన్ను ఆదరించి, అఖండ మెజారిటీతో గెలిపించి, నాకు ఘనవిజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, యువతకు నా హృదయపూర్వక అభినందనలు. మీ అందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి కృషిచేస్తానని హృదయపూర్వకంగా తెలియజేస్తున్నాను.

మీ.. గొందేశి లక్ష్మణరెడ్డి (భక్తుడు మనవడు)

సిద్దేశ్వరం గ్రామం, పెదగంట్యాడ మండలం

(c) eenadu